
PMR BUILDING PLANNER
House Planning, Building permission, HMDA & DTCP Layout Permission Estimation, Home Loans, Valuations, Construction Drawings
P. Rajesh - 9866334557, 9100900931
polagonirajeshgoud@gmail.com Ragannaguda Bus stop, Near Jawid Habib

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784.





ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 13 ఎడిటర్ : పాలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- శనివారం - 14 - జూన్ - 2025

## లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లో హింసాత్మక నిరసనలతో పాక్షిక కర్ఫ్యూ

రాత్రి 8 నుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన మిగతా 2లో

## దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

వాషింగ్టన్‌లో సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేయొద్దని ట్రంప్ సూచన

ఆందోళనకారులపై "చాలా తీవ్రమైన బలప్రయోగం" ఉంటుందని హెచ్చరిక



అమెరికా సైన్యం 250వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శనివారం వాషింగ్టన్‌లో నిర్వహించ తలపెట్టిన సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపేవారిపై మిగతా 2లో

## 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

ఈయూ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న మెక్రాన్

యువతలో హింసా ప్రవృత్తి పెరుగుదలపై ఫ్రాన్స్ ఆందోళన



చిన్నారులు, యువతపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మిగతా 2లో

## 'డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు'



⌘కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

⌘ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలకు సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు.

తాడేపల్లి: కూటమి ప్రభుత్వం తన డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావులుగా వాడుకోవడం అత్యంత దారుణమని వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని మిగతా 2లో

# గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం

సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి

పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ పాఠశాలలు పెంచండి

విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హైదరాబాద్: "నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాంటిచోట్ల మౌలిక వసతులను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొని... ఇళ్లకు వెళ్లేలా డే స్కాలర్లకూ అవకాశం ఇవ్వడంపై అధ్యయనం చేయండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... "కోరుకున్న విద్యార్థులందరికీ గురుకులాల్లో సీట్లు ఇవ్వలేం. అయితే, డే స్కాలర్లకు సైతం గురుకులాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించవచ్చు. తర్వాత వారు ఇళ్లకు వెళ్లి కుటుంబంతో గడపొచ్చు. మిగతా 2లో

## అమరావతిని స్మశానంగా మార్చాలని చూశారు



- గత ప్రభుత్వం అమరావతిని స్మశానం అని చెబుతూ దానిని నిర్వీర్యం చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు.
- అమరావతిని పూర్తిగా స్మశానంగా మార్చే ప్రయత్నం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.
- కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

గత ప్రభుత్వం అమరావతిని స్మశానం అని చెబుతూ దానిని నిర్వీర్యం చేశారని మంత్రి సత్యకుమార్ అన్నారు. అమరావతిని పూర్తిగా స్మశానంగా మార్చే మిగతా 2లో

## అబద్ధాలతో దేశ యువతను ప్రధాని మోసం చేశారు

### 11 ఏళ్లలో 33 తప్పులు చేశారు

కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా.. యోగి రాజీనామా చేశారా..?

కాంగ్రెస్ పార్టీని చీల్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది: ఖర్గే సంచలన ఆరోపణలు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే తీవ్ర విమర్శలు

మోదీ 11 ఏళ్ల పాలనలో 33 తప్పులు చేశారు

ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోడీపై మిగతా 2లో

## బాబు ఏడాది పాలన అంతా త్రీడీ గ్రాఫిక్స్



బీజేపీకి జగన్ దత్త పుత్రుడు: వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.

బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు.

బీజేపీ కి వైఎస్ జగన్ దత్త పుత్రుడు అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

## చంద్రబాబు బాధ్యతలు చేపట్టడం వారికి శాపంగా మారింది

### పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు

తమ పాలనలో రైతు రాజ్యం నడిచిందని, రైతులకు స్వర్ణయుగమని వ్యాఖ్య


పొగాకు రైతులకు ధర తగ్గడం, కొనుగోళ్లు లేకపోవడంతో తీవ్ర నష్టమని ఆరోపణ

రైతులను వెంటనే ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకునే స్థితిలో లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం అన్నదాతలకు మిగతా 2లో

## ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన దుస్థితి



- 'ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయ్యింది? నువ్వు చెప్పిన మార్పు ఇదేనా రేవంత్ రెడ్డి? చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చినవు' అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో విమర్శించారు. మిగతా 2లో

# రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది.

ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు.

చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ జీవితం ఒక చరిత్ర : కేటీఆర్

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ అంటే మిగతా 2లో

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి




⌘ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలోనే భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ పక్క భవనలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

వలసదారుల అరెస్టులకు వ్యతిరేకంగా చెలరేగిన హింసాత్మక నిరసనలు, దహనాలు, లూటీల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నుంచి పాక్షిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు మేయర్ కారెన్ బాస్ ప్రకటించారు. ఈ పరిణామం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లోని కొన్ని ప్రాంతాల్లో నిన్నటి నుంచి పాక్షిక కర్ఫ్యూ అమల్లోకి వచ్చిందని మేయర్ కారెన్ బాస్ తెలిపారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని, అవసరాన్ని బట్టి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని ఆమె వివరించారు. అయితే, కర్ఫ్యూ ప్రాంతాల్లో నివసించే వారికి, అక్కడ పనిచేసే ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.గతవారం లాస్ ఏంజెలెస్‌లో రోజువారీ కూలీలు, కార్మికులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. హోం డిపో పార్కింగ్ స్థలంలో, ఒక వస్త్ర తయారీ కంపెనీలో ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు 40 మందికి పైగా వలసదారులను అదుపులోకి తీసుకోవడంతో శుక్రవారం నుంచి ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఈ దాడులే ప్రస్తుత అశాంతికి మూలకారణమని మేయర్ బాస్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తోందని, దీనిని అదుపులోకి తీసుకురావడానికి లాస్ ఏంజెలెస్ పోలీస్ విభాగానికి అదనపు సహాయం అవసరమని మేయర్ కారెన్ బాస్ అంగీకరించారు.

# దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

“చాలా తీవ్రమైన బలప్రయోగం” ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దేశాన్ని ద్వేషించేవారే ఇలాంటి నిరసనలకు పాల్పడతారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలను ట్రంప్ నార్త్ కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్‌లో సైనిక దళాల 250వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా చేశారు. ఈ వేడుకలు శనివారం నాటి కవాతుతో ముగుస్తాయి, అదే రోజు ట్రంప్ 79వ జన్మదినోత్సవం కూడా కావడం గమనార్హం. ఫోర్ట్ బ్రాగ్‌లో అమెరికా సైన్యం నిర్వహించిన క్షిపణి దాడి, హెలికాప్టర్ దాడి, ఒక భవనంపై జరిపిన దాడి ప్రదర్శనలను ట్రంప్ వీక్షించినట్లు సిన్హువా వార్తా సంస్థ నివేదించింది.నార్త్ కరోలినాకు బయలుదేరే ముందు ఓవల్ ఆఫీస్ నుంచి ట్రంప్ మాట్లాడుతూ.. సైనిక కవాతు సందర్భంగా గుమికూడే నిరసనకారులను “చాలా పెద్ద బలంతో” ఎదుర్కొంటామని అన్నారని, శాంతియుత ప్రదర్శనలు, హింసాత్మక ఘర్షణల మధ్య ఎటువంటి తేడా చూపకుండా ఈ హెచ్చరిక చేశారని న్యూయార్క్ టైమ్స్ ఈ పరిణామంపై వ్యాఖ్యానించింది.

# 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

15 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా కట్టడి చేసేందుకు త్వరలోనే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వయంగా వెల్లడించారు. ఈ నిర్ణయం అమలైతే, ప్రపంచంలో ఇలాంటి కఠిన నిబంధనలు విధించిన రెండో దేశంగా ఫ్రాన్స్ నిలవనుంది.ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఒక పాఠశాలలో జరిగిన దారుణ ఘటన ఈ నిర్ణయానికి మరింత బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. తన బ్యాగును తనిఖీ చేస్తున్న పాఠశాల సిబ్బందిపై 14 ఏళ్ల విద్యార్థి కత్తితో దాడి చేసి ప్రాణాలు తీసిన ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే అధ్యక్షుడు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఒక ప్రముఖ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెక్రాన్ మాట్లాడుతూ, “15 ఏళ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాల వినియోగాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఏదైనా ఉమ్మడి నిర్ణయం తీసుకుంటుందేమోనని కొన్ని నెలల పాటు వేచి చూస్తాం. ఒకవేళ ఈయూ నుంచి ఎలాంటి స్పందన రాకపోతే, ఫ్రాన్స్ ప్రభుత్వమే ఈ నిషేధాన్ని అమలు చేస్తుంది” అని స్పష్టం చేశారు.యువతలో హింసాత్మక ధోరణులు నానాటికీ పెరిగిపోతున్నాయని, డిజిటల్ వేదికలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా పిల్లలకు అందుబాటులో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ‘డైవర్షన్ పాలిటిక్స్‌కి మహిళలను పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు’

ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసికొల్పి దాడులు చేయించే దిగజారుడు రాజకీయాలకు సీఎం చంద్రబాబే పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కేయాలనే దుర్మార్గమైన పాలనలో భాగంగానే మహిళలను ముందు పెట్టి కుటిల రాజకీయానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఎక్కడికెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇది చూసి చంద్రబాబు, లోకేష్ ఓర్వలేక మహిళలను అడ్డం పెట్టుకుని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెగబడ్డారు. వారి దిగజారుడు రాజకీయాలకు మహిళలను పావులుగా వాడుకుంటున్నారు. మహిళల నిరసన పేరిట సాక్షి కార్యాలయాలను టార్గెట్ చేసుకుని గడిచిన మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలకు టీడీపీ కుట్ర చేసింది.మహిళలను ఆర్థికంగా ఆదుకోవడం, రక్షణ కల్పించడం వంటివి చేయకపోగా వారిని అడ్డం పెట్టుకుని కుట్ర రాజకీయాలు చేయడం దారుణం. ఏలూరులో సాక్షి కార్యాలయం మీద దాడికి టీడీపీ కుట్ర చేసింది. ముందుగా మహిళా కార్యకర్తలను పంపించి, వారి వెనుక టీడీపీ కార్యకర్తలను పంపించి దాడులు చేయించింది. తిరిగి ఆ నెపం వైయస్సార్‌సీపీ మీదకు నెట్టాలని చూస్తున్నారు.సాక్షి టీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడిన మాటలకు వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేయడం సిగ్గుచేటు. చంద్రబాబులా మహిళల గురించి ఏనాడైనా వైఎస్ జగన్ చులకనగా మాట్లాడటం జరిగిందా? కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని మహిళల పుట్టుకనే అవమానించేలా మాట్లాడిందే చంద్రబాబు. దానికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లూ మహిళలకు అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలతో అండగా నిలిస్తే, చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు మహిళలను వాడుకుంటున్నాడు.ఈ ప్రభుత్వంలో మహిళలకు కనీస రక్షణ కూడా లేదు. డైవర్షన్ పాలిటిక్స్‌తో ఎంతోకాలం ప్రభుత్వాన్ని నడపలేరు. ఇలాంటి కుట్రలు, వక్రీకరణలు ఎంతోకాలం సాగవని గుర్తుంచుకోవాలి. కూటమి మోసపు హామీలు నమ్మి మోసపోయామని ఇప్పటికే మహిళలు ఆందోళనగా ఉన్నారు. పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఏడాది కాలంలోనే రూ.1.58 లక్షల కోట్లు అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ఒక్క పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. మా ఐదేళ్ల పాలనలో చేసిన అప్పుల్లో 44 శాతం అప్పులు ఏడాదిలోనే చంద్రబాబు చేసేశాడు. మహిళలకు రక్షణ కల్పించలేని దుస్థితిలోకి కూటమి ప్రభుత్వం దిగజారిపోయింది. ఇప్పటికైనా చంద్రబాబు తన కుట్ర రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

# అమరావతిని స్మశానంగా మార్చాలని చూశారు

ప్రయత్నం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతంగా నిర్మాణం జరుగుతోందని చెప్పారు. దానికి అనుగుణంగా కేంద్రం కూడా నిధులు ఇచ్చి రాజధాని అభివృద్ధికి సహకరిస్తోందని అన్నారు.గతంలో కూడా కేంద్రం నిధులు ఇచ్చింది కానీ పట్టించుకోలేదని అన్నారు. జీవనాడి అయిన పోలవరాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పోలవరాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. గతంలో పోలవరంపై సమీక్షలు నిర్వహించిన దాఖలాలు కూడా లేవని అన్నారు. 2 లక్షల 10వేల కోట్లతో రాష్ట్రంలో మోడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారని చెప్పారు. నేడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సమీక్షలు చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలోనే భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ పక్క భవనలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. అనంతరం 97 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అర్హులైన 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భీమారం మండల ప్రజల చిరకాల కోరిక నేడూ నెరవేరబోతుంది.గతంలో మండల కేంద్రంలో ఉన్న పలు నిర్మాణాలను కలసి గట్టుగా తొలగించి ప్రజల కోరిక మేర వారు సూచించిన ప్రదేశంలోనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలో కాకతీయ కెనాల్ పై 2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి నీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం రోజున ప్రారంభం చేశారు. సుదీర్ఘంగా వల్లంపల్లి ప్రజలు ఎదురుచూస్తున్న నూతన బ్రిడ్జి అందుబాటులోకి రావడం సంతోషకరం అనీ అన్నారు. నూతన రోడ్లు అందుబాటులోకి రావడం ఒక గ్రామంలో నుండి మరొక గ్రామానికి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు.

# ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన దుస్థితి

‘ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయ్యింది? నువ్వు చెప్పిన మార్పు ఇదేనా రేవంత్ రెడ్డి? చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చినవు’ అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ‘ఎక్స్’లో విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్లు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రెటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చారని పేర్కొన్నారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సీఎం చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు. నెలనెలా నిధులు లేక గ్రామాలు మురికి కూపాలుగా మారాయని.. కొన్నిచోట్ల ట్రాక్టర్లను అధికారులు మూలకు పెట్టారని.. మరికొన్ని చోట్ల వారం, మూడు రోజులకు ఒకసారి నడుపుతున్నారని పేర్కొన్నారు.కాలిపోయిన వీధి దీపాలు మార్చడానికి నిధులు లేక గ్రామాలు చీకటిమయం అవుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక భారాన్ని మోయలేక పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ప్రతినెలా 1వ తేదీనే జీతాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు రెండు నెలల జీతాలు అందక నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నెలనెలా రూ.275 కోట్ల జీపీ నిధులు విడుదల చేశామని వెల్లడించారు. పాలన గాలికి వదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు మూడురోజులుగా ఢిల్లీలో తీష్ట వేశారని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర హోదా సాధించడం నుండి కాళేశ్వరం వంటి పరివర్తన కలిగించే ప్రాజెక్టును అందించి ప్రజల జీవితాలను మార్చారని, ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం



తర్వాత వారు ఇళ్లకు వెళ్లి కుటుంబంతో గడపొచ్చు. దీనిపై పరిశీలించండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర విభాగాల కింద ఇంటర్ వరకు ఉన్న వివిధ విద్యాసంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న చోట కొత్తగా ప్రస్తుత ఏడాది నుంచే 571 ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభిస్తున్నాం.

ఆ స్థలాల్లో కొత్త పాఠశాలలు

రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్నందున పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి. హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన/వదిలేసిన స్థలాల్లో వాటిని ప్రారంభించండి. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తే ప్రయోజనం ఉంటుంది. మనిషి జీవితంలో కుటుంబం, సమాజాల ప్రాధాన్యాన్ని, వాటిపై ఉండాల్సిన బాధ్యతను పిల్లలకు తెలిసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు బాధ్యతాయుత పౌరులుగా మారతారు” అని అభిప్రాయపడ్డారు. అద్దె చెల్లించని కారణంగా గురుకులాల భవనాలకు వాటి యజమానులు తాళాలు వేస్తున్న విషయం తనకెందుకు చెప్పలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం. సమీక్షకు కొందరు సరిగా సన్నద్ధమై రాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ గణపతిరెడ్డి... వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ భవనాల ఆకృతుల నమూనాలను చూపించగా... సీఎం రేవంత్‌రెడ్డి వాటికి కొన్ని మార్పులు సూచించినట్లు సమాచారం. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

ఆ చట్టం అమలుపైనా చర్చ!

విద్యా హక్కు చట్టంలోని 12(1)(సి) సెక్షన్‌ను అమలు చేస్తామని, దాని ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించేలా చూస్తామని, ఫీజులను తామే చెల్లిస్తామని ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో సీఎం సమీక్షలో దానిపైనా చర్చించినట్లు సమాచారం. కర్ణాటక తరహాలో ప్రభుత్వ పాఠశాలలు లేనిచోట్ల మాత్రమే విద్యార్థులకు ప్రైవేట్‌లో చదువుకునే అవకాశం ఇవ్వడంపై ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలోనే కొత్తగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తే... సమస్యే ఉండదని భావించి 571 పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించినట్లు భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడు

ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుంది. 100 జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లర గాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం.. చివరకు శాఖలు కేటాయించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారుబీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరికాసేపట్లో కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు 100 జన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు.ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు.బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు అభివాదం చేశారు మాజీ సీఎం. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు.కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా ఈరోజు (బుధవారం) సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది.కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించనున్నారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు.

# అబద్ధాలతో దేశ యువతను ప్రధాని మోసం చేశారు

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు.గత 11 ఏళ్లలో ప్రధాని మోదీ 33 తప్పులు చేశారని ఆరోపించారు. మోదీ కేవలం ఓట్ల రాజకీయాలకు మాత్రమే పాల్పడుతున్నారని, నిరంతరం అబద్ధాలు చెబుతూ యువతను, పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రధానిని ఎన్నడూ చూడలేదని చెప్పారు. బుధవారం ఆయన కర్ణాటక లోని కలబురిగిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను మోడీ పూర్తిగా భ్రష్టు పట్టించారని ఫైర్ అయ్యారు. ఈడీ దాడులతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను బీజేపీ లక్ష్యంగా చేసుకుందన్నారు. అంతేగాక కాంగ్రెస్ లో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు.లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంచడంపై స్పందిస్తూ.. మోడీ ప్రతిపక్షాలకు చిన్న పదవి కూడా ఇవ్వడం లేదని, దీనిని బట్టి చూస్తే ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. బెంగళూరు తొక్కిసలాట ఘటనను బీజేపీ రాజకీయం చేస్తోందని, సీఎం సిద్ధరామయ్య రిజైన్ చేయాలని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కుంభమేళాలో తొక్కిసలాట జరిగిన తర్వాత ఉత్తరప్రదేశ్ సీఎం ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ఇందుకోసం అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పదకొండేళ్ల పాలనలో దేశ యువతను తప్పుదోవ పట్టించారని, అనేక తప్పులు చేశారని దుయ్యబట్టారు.వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం ఆరోపణలకు సంబంధించి ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల ఇళ్లపై ఈడీ దాడులు చేయడంపై ఆయన కర్ణాటకలోని కల్బురిగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు. “కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకే మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. మా ఎంపీలపై ఆరోపణలు మోపి, దాడులు చేయిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి చీలిక రాదు, మేమంతా ఐక్యంగా ఉన్నాం” అని ఖర్గే స్పష్టం చేశారు.

11 ఏళ్ల పాలనలో 33 తప్పులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. “మోదీ పదకొండేళ్ల పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. లెక్కలేనన్ని అబద్ధాలు చెప్పి దేశ యువతను మోసం చేశారు. ఈ సుదీర్ఘ కాలంలో ఆయన ప్రభుత్వం ఏకంగా 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో ఇలా అబద్ధాలు చెప్పి, యువతను, పేదలను మోసగించి ఓట్లు దండుకునే ప్రధానమంత్రిని ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు మోదీ రూపంలో చూస్తున్నాను. ఆయనకు ప్రజల బాగోగుల గురించి ఏమాత్రం పట్టదు” అని ఖర్గే ఆరోపించారు.

ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ప్రధాని

లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఇప్పటికీ ఖాళీగా ఉంచడాన్ని కూడా ఖర్గే తప్పుబట్టారు. “గతంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలని మేమే ప్రతిపాదన చేశాం. కానీ, మోదీ సర్కార్ మాత్రం ఆ సంప్రదాయాన్ని గాలికొదిలేసింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనుకాడుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీకి ఎన్నోసార్లు లేఖలు రాశాను. అయినా ఆయన ఏమాత్రం పట్టించుకోలేదు.

# చంద్రబాబు బాధ్యతలు చేపట్టడం వారికి శాపంగా మారింది

శాపంగా పరిణమించిందని ఆయన అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా పొదిలిలోని పొగాకు బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని జగన్ విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, కొండెపి ప్రాంతాల్లో ఇటీవలే ఇద్దరు రైతులు తనువు చాలించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సిన దయనీయ పరిస్థితుల్లో రైతులున్నారని ఆయన ఆరోపించారు.

మాది రైతు రాజ్యం, ఇది దళారీల రాజ్యం

తమ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిచిందని, అది రైతులకు స్వర్ణయుగమని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు భరోసా సాయం అందడం లేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలతో పాటు మరో ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ గత ఏడాది ఆ ఇరవై వేల రూపాయలను ఎగ్గొట్టారని ఆరోపించారు. “మోదీ తన వాటా ఇచ్చారు, చంద్రబాబు మాత్రం ఎగనామం పెట్టారు” అని ఆయన అన్నారు.తమ హయాంలో ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించామని, అదనంగా పది వేల రూపాయల వరకు అందించామని తెలిపారు. పారదర్శకంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేశామని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) రైతులకు వెన్నెముకగా నిలిచాయని వివరించారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, మార్కెట్‌లో పోటీ పెంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశామన్నారు. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా, రాష్ట్రం తరఫున అనేక పంటలకు కనీస మద్దతు ధర కల్పించామని, ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఐదెకరాల మిర్చి రైతులకు నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు.

కూటమి పాలనలో అంతా అధ్వానం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారని జగన్ ఆరోపించారు. దళారుల ప్రమేయం లేకుండా ఇప్పుడు పంటలు అమ్ముకునే పరిస్థితి లేదని, ఈ-క్రాప్ వ్యవస్థను నీరుగార్చారని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొగాకు రైతుల కష్టాలను ప్రస్తావిస్తూ, 2023-24లో కిలో పొగాకు 366 రూపాయలకు అమ్ముడుపోగా, ఇప్పుడు 240 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు.

# బాబు ఏడాది పాలన అంతా త్రీడీ గ్రాఫిక్స్

విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ బీజేపీతో చంద్రబాబుది పొత్తు అయితే జగన్‌ది అక్రమ పొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ మీద చంద్రబాబు, జగన్ ఈగ కూడా వాలనివ్వరన్నారు. బీజేపీని విమర్శించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ అని షర్మిల చెప్పారు.బీజేపీ అరాచకాలను ప్రశ్నించేది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. బీజేపీ రాష్ట్రానికి మోసం చేస్తుంటే ప్రశ్నించే దమ్ము జగన్‌కి, చంద్రబాబుకి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విభజన సమస్యలు ఉన్నాయని చెప్పారు. విభజన హామీలు బీజేపీ అమలు చేయడం లేదని మండిపడ్డారు.ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎప్పుడో బాగుపడి ఉండేదన్నారు. హోదా పేరుతో ఇంతకాలం రాజకీయాలు చేశాయన్నారు. ప్రత్యేక హోదా కోసం ఎవరు కూడా నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ప్రజలకు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ అని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాపేనా.. చంద్రబాబు సమాధానం చెప్పాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైందని ఇచ్చిన వాగ్దాలను నిలబెట్టుకోవడం ఉందా లేదా అని ప్రశ్నించారు.వాగ్దానాలను నిలబెట్టుకునే ఉద్దేశ్యం ఉందా లేదా అని నిలదీశారు. కాలయాపన చేస్తూ మళ్లీ ఎన్నికల ముందు, చివరి ఏడాది వాగ్దానాలను అమలు చేసే ఆలోచన ఉందా చంద్రబాబు సమాధానం చెప్పాలని అన్నారు. ఏడాది పాటూ చంద్రబాబు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.సూపర్ సిక్స్‌లో భాగంగా చంద్రబాబు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల రూపాయలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. నలుగురు బిడ్డలు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్న చంద్రబాబు ఇంట్లో ఒక్కబిడ్డకు రూ.15వేలు కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగభృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగభృతి కూడా ఎగ్గొట్టారని విమర్శించారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com




# మూసివేసిన 24గంటల్లో రవీంద్ర భారతి స్కూల్ ఓపెన్

### శ్మశానం పక్కన స్కూల్ రన్.. బిల్డింగ్ సెల్లార్ లో ప్లే గ్రౌండ్
### అనుమతులు లేవని ముందు మూసివేత, తర్వాత తెరుచుకున్న స్కూల్
### అధికారులను స్కూల్ యాజమాన్యం మేనేజ్ చేసిందా?




రంగా రెడ్డి- ప్రభాత సూర్య: రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో మూతపడిన రవీంద్ర భారతి స్కూల్ మళ్ళీ తెరుచుకుంది. అది కూడా రాత్రికి రాత్రే...మళ్ళీ తెరుచుకుంది. ఒక స్కూల్ నిబంధనలు పాటించలేదు, అనుమతులు తీసుకోలేదు అని మూసేసిన విద్యాశాఖ అధికారులు...అన్ని సక్రమంగా ఉన్నాయని ఓపెన్ చేశారు. రవీంద్ర భారతి స్కూల్ స్మశానం పక్కన నడుపుతున్నారు బిల్డింగ్ కు ఎన్ఓసి కూడా లేదు. అంతే కాదు స్కూల్ లో కనీస సౌకర్యాలు లేవు. స్కూల్ అన్నప్పుడు విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఉండాలి. విద్యతో పాటు క్రీడలు ముఖ్యం. కానీ రవీంద్ర భారతి స్కూల్ కి ఆట స్థలం కూడా లేదు. బిల్డింగ్ సెల్లార్ లో పార్కింగ్ కోసం ఉంచిన స్థలాన్ని పిల్లల ఆట స్థలం చేశారు. సెల్లార్ లో ఆట స్థలం ఉండటం నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. కానీ ఇవేమీ పట్టని...స్కూల్ యాజమాన్యం






ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. అయితే ఈ కారణాలతో స్కూల్ ని మూసేస్తున్నామని అధికారులే చెప్పారు కానీ స్కూల్ మూసేస్తున్నట్టు ఆర్డర్స్ ఇచ్చిన 24 గంటల్లోనే తెరుచుకుంది. రవీంద్ర భారతి స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, అనుమతులు లేకుండా పాఠశాల నడుపుతుందని బీసీ సంక్షేమ సంఘం కొన్ని రోజులుగా పోరాటం చేసింది ఆ పోరాట ఫలితంగా రవీంద్ర భారతి స్కూల్ పై విద్యశాఖ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ...తిరిగి తెరుచుకునేలా ఎలా సాధ్యం అయ్యిందని చర్చ జరుగుతోంది అధికారులే అమ్ముడుపోయి స్కూల్ ని మళ్ళీ తెరిపించారా? స్కూల్ మళ్ళీ 24 గంటల్లో తెరుచుకోవడానికి కారణం ఏంటి? ఆదికారులను స్కూల్ యాజమాన్యం మేనేజ్ చేసిందా? అధికారులకు డబ్బులు అందాయా ? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంచిగా ఎడిట్ చేయండి అన్ని ఫొటోస్ వాడగలరు


తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
TELANGANA B.C. SANKSHEMA SANGAM
PRESS NOTE Date : 13th june 2025
Arra sreehary gowd
State vice President
+919949956255

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమేభూ భారతి

తుర్కయంజాల్,జూన్ 13(ప్రభాత సూర్య: ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అబ్దుల్లాపూర్ మెట్ మండల తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తుర్కయంజాల్ లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో వారు మాట్లాడుతు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. 173అర్జీలు వచ్చాయన్నారు, అర్జీలు సమర్పించిన వారికి సత్వర ఎ పరిష్కారం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఇందిర,రాంబాబు, సర్వేయర్ జ్యోతి, అర్జీదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్
### యాచారంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యకర్తల సమావేశం



యాచారం సూర్య న్యూస్ (జూన్ 13):. యాచారం మండలంలో జులై 7 న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమా ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్ అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సుమారు 30 సంవత్సరాలుగా రాజి లేని పోరాటం నిర్వహించారు. మార్పిఎస్ ఉద్యమం, కేవలం మాదిగల కోసము కాకుండా ప్రజా సమస్యలపై న పోరాటాలు నిర్వహించారు. చిన్నారులకు గుండె జబ్బులు, ఆపరేషన్లు కోసం, ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులకు పింఛన్లు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులలో ప్రమోషన్లు కోసం ఉద్యమాన్ని నడిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కే మహేష్, చింతపట్ల %మీరా% గ్రామ అధ్యక్షుడు జోగు సత్యం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సతీష్, మస్క్ బన్నీ, మచ్చ జంగయ్య, సిద్దు, జె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార కోసం కృషి

### డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సాగర్



యాచారం సూర్య న్యూస్ (జూన్ 13):. భూభారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నక్కర్త లో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అసైన్మెంట్, భూదాన్, ఇనాం, పట్టా భూములు అర్హులైన రైతులందరికీ ఆన్లైన్లో ఎక్కించడానికి ప్రభుత్వ ఆదేశాలను రెవిన్యూ అధికారులు కృషి చేస్తామని తెలిపారు. రైతులందరూ సధ్వినిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, స్పెషల్ ఆఫీసర్, రవీందర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ


### చింతపల్లి వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి.



చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 13: రైతు భరోసా పథకం- వానాకాలం 2025లో కొత్తగా పట్టాలు పొందిన రైతులు జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని చింతపల్లి మండల వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ డాక్యుమెంట్స్ సంబంధిత ఏఈఓలకు సమర్పించాలన్నారు. గతంలో డబ్బులు వచ్చిన వారు జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు.

### - ప్రైవేటు స్కూల్స్‌లో జోరుగా పుస్తకాల విక్రయం
### - తప్పనిసరిగా కొనాల్సిందేనంటున్న పాఠశాలల యాజమాన్యాలు
### - నిబంధనలకు విరుద్ధంగా స్టాల్స్ ఏర్పాటు
### - విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి
### - పట్టించుకోని అధికారులు




రంగా రెడ్డి, ప్రభాత సూర్య (ఎడ్యుకేషన్,): తుర్కయంజాల్ లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పి స్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది.

అధిక ఫీజులు.. వసతులు కరువు...

ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయ్‌లెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.


షాపులుగా మారిన పాఠశాలలు..

పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టుమని రెండు రోజులు కాకముందే పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నుంచి స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యా యులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది ?

కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎస్సై ముత్యాల రామ్మూర్తితో ప్రభాత సూర్య ప్రతినిధి ముఖాముఖి



చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి నెట్వర్క్ ఇంచార్జ్ వెంకటేష్ జూన్ 13: చింతపల్లి మండల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం పోలీసు సిబ్బందితో పర్యవేక్షణలో ఉంటున్నామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా "ప్రభాత సూర్య" ప్రతినిధితో కాసేపు ముచ్చటించారు.

ప్రశ్న: మండలంలో నేరాలను అరికట్టడానికి మీరు తీసుకుంటున్న చర్యలేవి?

ఎస్సై: నేరాల నియంత్రణకు ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నాం

ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్ ఐ: ప్రతిరోజు వాహన తనిఖీలు చేస్తూ, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: మత్తు పదార్థాలను అరికట్టడానికి మీరు తీసుకున్న చర్యలు ఏవి?

ఎస్సై: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న వారిపై, నిషేధిత వస్తువులను అమ్మే వారిపై గంజాయి,గుడుంబా విక్రయించే వారిపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నాము.

ప్రశ్న: ప్రజలకు మీరు ఇస్తున్న సందేశం?

ఎస్ ఐ: కనీ విని ఎరగని రీతిలో ఆన్లైన్, దోపిడీలు, దొంగతనాలు, భూ కబ్జాలు తదితర మోసాలు జరుగుతున్నాయి. ఏ వైపు నుండి ఎలాంటి ప్రమాదం, ముంచుకు వస్తుందో తెలియదు కనుక ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. పోలీసులు ప్రజల మధ్య మంచి సంబంధాలు కలిగి ఉండాలి.

ప్రశ్న: గో రక్షణకు చర్యలు తీసుకుంటున్నారా?

ఎస్ ఐ: హైదరాబాదు- నాగార్జునసాగర్ హైవేపై గోవులను తరలించకుండా వాహన తనిఖీలు చేస్తూ పట్టుపడిన గోవులను గోశాలలకు పంపించి కేసులు నమోదు చేస్తున్నాం. పశు వైద్యాధికారులతో కలిసి గోవులను కాపాడు తున్నాం

ప్రశ్న: నిత్యం ఏ రకమైన కేసులు నమోదు అవుతున్నాయి?

ఎస్ ఐ: పోలీస్ స్టేషన్ కు ఎక్కువగా భూతగాదాలు, గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు, దొంగతనాలపై కేసులు నమోదవుతున్నాయి.

ప్రశ్న: ప్రజలకు మీరు ఇస్తున్న సందేశం ఏమిటి?

ఎస్ ఐ: శాంతి భద్రతలు కాపాడడం కోసమే మేము నిరంతరం శ్రమిస్తున్నాం. మీ సహకారం మాకు చాలా అవసరం ఏ చిన్న సమస్య అయినా మాకు తెలియజేయండి వెంటనే స్పందిస్తాం.

## ఆర్యవైశ్య మహాసభ నూతన చింతపల్లి అధ్యక్షుడుగా వందనపు ఆంజనేయులు

### రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తా.
### వందనపు ఆంజనేయులు.





చింతపల్లి, ప్రభాత సూర్యప్రతిని ధి జూన్ 13: చింతపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ సమావేశాలు మాల్( వీటి నగర్ )ఊరే యాదయ్య గార్డెన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వందనపు. ఆంజనేయులు ఆర్యవైశ్య మహాసభ చింతపల్లి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గోడకొండ్ల, వీటి నగర్ కు చెందిన ఊరే సురేష్ మండల ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా కొరివి . యాదగిరి, ఉపాధ్యక్షుడిగా కొక్కొండ. అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల. చంద్రశేఖర్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్. ముచ్చర్ల యాదగిరి, చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ ధనుంజయ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే. లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, చింతపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల .నగేష్, చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు కొమిరిశెట్టి వెంకటయ్య, జిల్ల యాదగిరి దాచేపల్లి. మధు, ప్రసాద్, బొలసాని సత్యనారాయణ, ఉప్పల మోహన్,వి.కే.శ్రీను, కొరివి .రాధాకృష్ణ, యాదయ్య, మాల్ పట్టణానికి చెందిన పోలిశెట్టి .సత్యనారాయణ,శ్రీను, వాస .శ్రీనివాస్, బండారు. సీతారాములు, మానాల శ్రీను, ఉప్పల రమేష్, మంచికంటి. శంకర్,కే. వేణు మాల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, చింతపల్లి మండలంలోని ఉన్న అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగ కొనసాగుతున్న రైతు సదస్సులు




చింతపల్లి, ప్రభాత సూర్య ప్రతినిధి జులై 13: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి లో భాగంగా రైతు సదస్సులను ఏర్పాటు చేసి భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తులు స్వీకరించి తగు న్యాయం చేయాలని ప్రతిపాదించిన సంగతి వివిధమే. మండలంలో జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభమై ముమ్మరంగా కొనసాగుతున్న రైతు సదస్సులు. శుక్రవారం ఘడియ గౌరారం, కర్మపల్లి గ్రామాలలోలో రైతు సదస్సులు కొనసాగాయి. గడియ గౌరారం లో 49 దరఖాస్తులు రాగా కుర్మపల్లి లో 58 దరఖాస్తులు రైతుల నుంచి వివిధ సమస్యలపై వచ్చాయని తహసిల్దార్ రమాకాంత్ శర్మ తెలిపారు. అర్జీలను పరిశీలించి త్వరలోనే సమస్యల పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సునీత, కంప్యూటర్ ఆపరేటర్ వాలు, జూనియర్ అసిస్టెంట్ నవీన, శ్రీనివాస్ రెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### సీబీఎస్ఈ కరికులం పేరుతో
## సెంట్ జోసెఫ్ స్కూల్ మోసాలు..


తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
Regd. No. 108/10
TELANGANA B.C. SANKSHEMA SANGAM
B.C. Bhavan, H.No. 3-6-427/1, 2nd Floor, Street No. 4 & 5, Beside Taruni Jwellers, Himayat Nagar, Hyderabad - 500029

EKASHILA GROUP OF INSTITUTIONS- TELANGANA PRESENTS St.JOSEPH HIGH SCHOOL -CBSE CURRICULUM- Priyadarshini Colony, Bagh Hayath Nagar, Rangareddy

date: 09/06/2025

To
The Collector/district educational officer Rangareddy
subject: please take action immediately

In Hayathnagar village of Hayathnagar Mandal, St. Joseph High School ( EkaShila group of schools ) doesn't have any CBSE recognition, but they are taking admissions under the name of CBSE curriculum, and also in the name of CBSE curriculum they are collecting more and more fees'es minimum 70.000 from parents.and openly they are publicityzing CBSE curriculum in name plates and name boards and pomplets and all publicity , so they are brutally cheating simultaneously parents, students and education department also. so please file a cheating case and take immediate action against that school management

V. Shiva kumar
State Spokes Person
+919394736326

DEO Take n/a

హయత్ నగర్-ప్రభాత సూర్య: స్కూళ్లు ఓపెన్ అయ్యాయి. విద్యార్థుల అడ్మిషన్ కోసం స్కూళ్లు తల్లిదండ్రుల వెంట పడుతాయి. తల్లి దండ్రులు తమ పిల్లలకు ఉత్తమ విద్య అందించాలని, జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్న స్కూళ్ళలో.. అడ్మిషన్ కోసం చూస్తారు. ఇదే అదనుగా ఫేక్ స్కూల్స్ ఎక్కువ అయ్యాయి. సీబీఎస్ఈ వంటి కరికులం ఉందని మోసం చేస్తున్నాయి. ఇదే కోవాలో మోసాలకు దిగిన సెంట్ జోసెఫ్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. హయత్ నగర్ లోని ఈ స్కూల్ కొన్నేళ్లుగా సీబీఎస్ఈ కరికులం ఉందని.. అడ్మిషన్ తీసుకుంటోంది. తల్లి దండ్రులు ఇది గమనించక... తమ పిల్లలను చేర్పించారు. ఈ స్కూల్ లో ఫిజులం కొనసాగుతోంది. లక్షల్లో ఫీజులు వసూల్ చేస్తున్నారు. ఐతే ఈ మోసం గమనించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యాశాఖకు ఫిర్యాదు చేసింది. సెంట్ జోసెఫ్ స్కూల్ సీబీఎస్ఈ కరికులం ఉందని.. ఉత్తమ బోధన చేస్తామని.. అనేక ప్రకటనలు ఇచ్చి తల్లిదండ్రులను మోసం చేసిందని..రంగా రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారికి టి. బి. ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిర్యాదు చేసారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా జనిగర్ల నాగరాజు పుట్టినరోజు వేడుకలు




: కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన కేకు నాగరాజు తో కట్ చేయించి పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, పొడపాటి మహేష్, మేకల మాల్యాద్రి, పోలుగంగు కృష్ణ, చిత్తారి మల్లికార్జున, చందూరి శ్రీను, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకట కృష్ణ, గుమ్మా శివ, పసుపులేటి రమణయ్య, అత్తింటి శ్రీనివాసులు, మన్నం కృష్ణ, రామరాజు, శేఖర్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో సోమ సర్కిల్ పశుపు మయం

**-=కూటం ప్రభుత్వం నూక్షిన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



ఎమ్మిగనూరు, :కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది ఆయన సందర్భంగా నేడు నియోజకవర్గ వ్యాప్తిగా డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేయబడినవి. వాటిలో భాగంగా సోగనూరు రోడ్, జెడిపి బాయ్స్ హై స్కూల్ సమీపంలో



సోగనూరు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లు నిధులతో భూమిపూజ నిర్వహించి, శిలాఫలక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మిగనూరు, సోమప్ప సర్కిల్ కూటమి ప్రభుత్వ తొలి సంవత్సర పూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన సుపరిపాలన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని వారితో ప్రభుత్వం అందించే పథకాలు మరియు పార్టీ భవిష్యత్తు కార్యాచరణ పై ప్రసంగించారు. అనంతరం శివ సర్కిల్ నుంచి గుడికల్ సచివాలయం వరకు పార్టీ శ్రేణులతో పాదయాత్ర నిర్వహించారు.గుడేకల్ సచివాలయం నందు మరియు మటన్ మార్కెట్ నందు పలు రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు, పార్టీ నాయకులతో మరియు కార్యకర్తలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాలు ముగిసిన అనంతరం గుడేకల్ గ్రామంలో కార్యకర్తలతో మరియు స్థానిక ప్రజలకు కలిసి భోజనం భోజనం చేసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో డీఎస్సి అభ్యర్థుల కోసం ఉచిత భోజన కార్యక్రమం ఐదవ రోజు విజయవంతం



ఎమ్మిగనూరు,: బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి ఆదేశాల మేరకు, డీఎస్సి అభ్యర్థుల కోసం ఎమ్మిగనూరులో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం ఈరోజు ఐదవ రోజుకు చేరింది.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు కార్యాలయం వద్ద జరిగే ఈ కార్యక్రమం పరీక్షలు పూర్తి అయ్యేవరకు నిరంతరం కొనసాగుతోంది.ఈరోజు ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ డా. రఘు గారు కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం బుట్టా ఫౌండేషన్ చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. "ఎలాంటి సంకోచం లేకుండా వచ్చి భోజనం చేయండి, ఈ కార్యక్రమం మీ విజయం కోసం" అని అభ్యర్థులను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గ్రీవెన్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్,నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు బలరాం యాదవ్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శి కొరిశెట్టి విశ్వనాథ్,నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, పామయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లక్ష్యాన్ని పూర్తి చేయండి
### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల,:ఈ నెల 13వ తేదీన బెలుం గుహల్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ సమష్టి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ, జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల స్థలాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈ నెల 14వ తేదీన ఉ.7గం.ల నుండి ఉ.8.గం.ల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని యోగ మాస్టర్ ట్రైనర్స్ కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేశ ప్రధాని దేశం మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారని... అయితే మన రాష్ట్రంలోనే లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు చేసినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండలం, నియోజకవర్గ హెడ్ క్వాటర్స్ లో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్, డిఎస్డిఓ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ కు సంబంధించి 8 లక్షల రిజిస్ట్రేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 7.54 లక్షల రిజిస్ట్రేషన్ పూర్తయిందని పెండింగ్లో ఉన్న 46వేల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఈ నెల 14, 21వ తేదీలలో జరిగే కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులందరినీ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసి వారికి శిక్షణ ఇచ్చి 14వ తేదీన యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడా యోగంద్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరినీ ఉత్తేజ పరచి ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## తెలుగు, ఆంగ్ల, హిందీలో
## యోగపై పాట రూపొందించిన వారికి నగదు బహుమతి
### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల,శివసూర్య, :యోగా సంగీత విభావరికి సంబంధించి తెలుగు, హిందీ, ఆంగ్లంలో పాటను రూపొందించిన వారికి లక్ష రూపాయలు నగదు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో యోగ నిర్వహణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పాటను రూపొందిస్తే ఉత్తమ పాట రచయితకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు.యోగ క్రియలపై శ్రద్ధ,ఆసక్తి ఉన్న వ్యక్తులు తెలుగు, హిందీ, ఆంగ్లంలలో పాటను రూపొందించాలన్నారు. జిల్లాలో స్థాయిలో ఎంపికైన పాటలను రాష్ట్రానికి పంపడం జరుగుతోందన్నారు. అందులో మొదటి స్థానం సాధించిన వారికి లక్ష రూపాయల మేరకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో ఉన్న వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఈనెల 16వ తేదీ పదివేల మందితో యోగ నిర్వహణ
## సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్
### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల,,జూన్ 12 :యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, డిఎంహెచ్ఓ, డిఎస్డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మన ఆరోగ్యం కొరకే యోగా...
## జూన్ 17న 5 వేల మందితో యోగా...
## కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు...




కర్నూలు, : -యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు

గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే వారి సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించుకున్నామని, ఈ




నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమంలో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు.జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాల లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ కైప పద్మ లతారెడ్డి తెలిపారు.మొట్టమొదట జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సీఈఓ జడ్పీ, సీఈవో సెట్కూర్, టూరిజం అధికారి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు.ఆయుష్ డాక్టర్ ప్రసాద్ యోగ విన్యాసాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.జిల్లా యోగా అసోసియేషన్ చిన్నారులు అడ్వాన్స్ యోగా , ఆర్టిస్టిక్ పెయిర్ యోగా ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిఎస్పి రాఘవేంద్ర ఆచారి, జిల్లా టూరిజం అధికారి విజయ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల, ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ , రాష్ట్ర యోగ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అవినాష్, ,జిల్లా ఆయుష్ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ లు కైప పద్మలతా రెడ్డి,నిలోఫర్, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

## జూన్ 21 వ తేదీన జిల్లా వ్యాప్తంగా
## అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



కర్నూలు:-జూన్ 21 వ తేదీన జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు... గురువారం ఉదయం యోగాంధ్ర నిర్వహణపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర నిర్వహణ లో భాగంగా రిజిస్ట్రేషన్ చేయడంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించామన్నారు.. రిజిస్ట్రేషన్ చేసిన పౌరులను ట్రైనర్ లకు మ్యాపింగ్ చేయడంలో 91 శాతం పురోగతి సాధించామన్నారు.. ఆలూరు, ఆదోని మున్సిపాలిటీ, సి.బెళగల్ మ్యాపింగ్ చేయడంలో వెనుకబడి ఉన్నారని, యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆలూరు, సి.బెళగల్ ఎంపిడిఓ లను, ఆదోని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..పౌరులకు శిక్షణ కార్యక్రమాలు ఇచ్చిన వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయడంలో కూడా ఆలూరు ఎంపిడిఓ, ఆదోని మున్సిపల్ కమిషనర్ వెనుకబడి ఉన్నారని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..వేదికల గుర్తింపు, ట్రైనింగ్, ర్యాలీలు నిర్వహించడం తదితర అంశాలపై ప్రతి రోజు సమీక్షించుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. జూన్ 21 వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 10 లక్షల 65 వేల మంది పాల్గొననున్నారన్నారు..ఇందులో భాగంగా జూన్ 14 వ తేదీన రిహార్సల్ గా మాస్ డెమాన్స్ట్రేషన్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరూ పాల్గొనేలా చూడాలన్నారు. వేదికల్లో గ్రీన్ మ్యాట్,తాగునీరు,.మెడికల్ కిట్స్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటుచే యాలని కలెక్టర్ ఆదేశించారు.. యోగా కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు..థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జూన్ 17వ తేదిన 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో నిర్వహించే యోగా కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు కలెక్టర్ కు వివరించారు.టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు..

## కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ౹ కర్నూలు కలెక్టరేట్ ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ యువజన, విద్యార్థి విభాగాలు నిర్వహిస్తున్న
### ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలు నిచ్చారు




ఎమ్మిగనూరు: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఖండిస్తూ, యువత%-%విద్యార్థుల హక్కుల సాధన కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో జూన్ 13న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు పోరు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి.నజీర్ అహ్మద్, విద్యార్థి విభాగ అధ్యక్షుడు బాలరాం యాదవ్ గారు వెల్లడించారు.వారు మాట్లాడుతూ "వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువత ఆశావహంగా ముందుకు సాగింది. ఫీజు రీయింబర్స్మెంట్, వసతి భత్యం వంటి పథకాలతో విద్యార్థులకు భరోసా, ఉద్యోగాల కల్పనకు సమగ్ర కార్యాచరణ అమలులో ఉండేది. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం బాధ్యతారహిత ధోరణితో పూర్వ ప్రభుత్వం చేపట్టిన ప్రజాప్రయోజన కార్యక్రమాలను నిలిపివేసింది," అన్నారు.నిరుద్యోగ భృతి నిలిపివేత, ఫీజు రీయింబర్స్మెంట్ జాప్యం, ఉద్యోగ నోటిఫికేషన్ల లేమి, పరీక్షల్లో అవినీతి, పేపర్ల లీకేజీలు ఇవన్నీ యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం. నేటి విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం నిలబడాల్సిన అవసరం దట్టంగా ఉంది" అని వారు స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఒక సంవత్సరం గడిచినప్పటికీ, విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం, అలాగే "యువగళం" పేరుతో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగాలు ఇచ్చే వరకు నెలకు ?3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడం యువతను తీవ్రంగా నిరాశకు గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేపథ్యంలో, రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని, అందుకు అనుగుణంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున యువత పాల్గొంటుందని వారు తెలిపారు."ఇది కేవలం నిరసన మాత్రమే కాదు, యువత భవిష్యత్తు కోసం గళమెత్తే ఉద్యమం. పాత ప్రభుత్వంలో అమలైన పథకాలను తిరిగి ప్రారంభించాలన్న డిమాండ్తో నిరసన చేపడుతున్నాం. ప్రతి జిల్లా నుంచి యువత గళమెత్తాలి" అని యువజన నేతలు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు హుస్సేన్, విజయ్, గిడ్డయ్య, నభి, రసూల్ తదితరులు పాల్గొననున్నారు

## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం




కర్నూలు,:జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం 12-06-2025 న కర్నూలు న్యాయ సేవా సదన్ నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లడుతూ బాల కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం 2016 ప్రకారం బాల బాలికల తో పని చేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధించడం అయినదని తెలిపారు. ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘించి



బాలలతో పని చేయించుకుంటే వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ బాల బాలికలతో షాపులందుగాని ఫ్యాక్టరీలందు గానీ పనిచేయించుకోవడం నేరమని తెలిపారు. ఎవరికైనా బాల కార్మికులు కనిపిస్తే 1098 కి గాని లేదా లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 గాని కాల్ చేసి తెలుపవలసిందిగా ప్రజలను కోరారు.జడ్జి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు . అనంతరం జిల్లా న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, బాల సంరక్షణ ఎన్జీవోస్ మౌనిక, జహంగీర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ వ్యవసాయ అధికారిగా ఉషారాణి బాధ్యతల స్వీకరణ..




దేవనకొండ,: దేవనకొండ మండల వ్యవసాయ అధికారిగా ఉషారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా కర్నూల్ నుంచి ఆమె ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారి సురేష్ బాబు తుగ్గలి మండలానికి బదిలీ అయ్యారు. ఉషారాణి మాట్లాడుతూ మండల అభివృద్ధి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నకిలీ విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

## నా క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించండి..

### విత్తనాలు ఫ్రీగా ఇస్తా!




**హైదరాబాద్, :** విత్తనాలు వేసుకునే శక్తి లేని వారు తన క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించండని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తాము విత్తనాలు అందిస్తాం అని, రైతులు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలని కోరారు. రైతులకు ప్రభుత్వం తరపున ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది మంచి వర్షాలు, పాడి పంటలతో తెలంగాణ దేశంలో అత్యధిక ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని మంత్రి పొన్నం ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్లలో 'ఏరువాక పౌర్ణమి' సందర్భంగా పొలం దున్నే కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఎడ్ల నాగలితో దుక్కి దున్ని విత్తనాలు చల్లారు. పొలం దున్నే కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు. రైతులు ఒక్క గుంట కూడా బీడు లేకుండా.. వరి, మొక్కజొన్న, ఆయిల్ ఫాం ఇతర ఏదైనా పంటలు వేయాలి. రైతులు ఎక్కడ ఖాళీ జాగా, బీడు లేకుండా చూడాలి. రైతులకు ప్రభుత్వం తరపున ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నాం. రైతులకు ఏ ఇబ్బంది లేకుండా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే ప్రభుత్వం మాది. ఈసారి దేశంలో అధిక ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. విత్తనాలు వేసుకునే శక్తి లేని వారు నా క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించండి. మేము విత్తనాలు అందిస్తాం, మీరు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలి. మొన్ననే హుస్నాబాదులో మూడు రోజుల పాటు రైతు మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ ప్రాంత రైతాంగానికి నూతన వ్యవసాయ విధానాలు, పద్ధతులపై మూడు రోజుల కాన్ఫరెన్స్ జరిగింది. పంటలు, యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులు అవగాహన చేసుకున్నారు' అని చెప్పారు.

## పొదిలిలో వైసీపీ శ్రేణుల దాడి..

## జగన్ క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్



**అమరావతి,:** ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, పోలీసులపై వైసీపీ సైకోల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారు.. ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలను వేశ్యలని కూసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారు అని పేర్కొన్నారు. అయినా, సొంత తల్లిని, చెల్లిని మెడ పట్టి బయటకు గెంటేశారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారు.. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశేనని ఎద్దేవా చేశారు. మహిళలపై వైసీపీ నేతలు ఒళ్లు బలిసి మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన దాడికి జగన్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.ు

## మోడీ అపాయింట్‌మెంట్‌పై షరతులు..

## కోవిడ్ టెస్ట్ చేయించుకుంటేనే పర్మిషన్



**న్యూఢిల్లీ,:** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కాళేశ్వరంను చిల్లర రాజకీయాలకోసం వాడుతున్నారు..



**హైదరాబాద్, :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న దర్యాప్తు నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యల్లో ముఖ్యంగా కొన్ని కీలకాంశాలు చర్చనీయాంశమయ్యాయి. ఎంత వర్షం వచ్చినా, ఎంత వాటర్ ఫ్లో వచ్చినా కాళేశ్వరం తట్టుకుంది. అలాంటి ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు కావాలనే డామేజ్ చేసి ఉంటారు. నాకు అదే అనుమానం ఉంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఉపయోగానికి నిర్మించిన ప్రాజెక్టును రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ వాడుకుంటుందని ఆరోపించారు. ఇరిగేషన్ విషయమై కేసీఆర్ కి ఉన్న అవగాహన ఏ నేతకీ లేదు. అలాంటి వ్యక్తిని కమీషన్ ముందు ప్రశ్నించడం అంటే హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడమే అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రెవంత్ రెడ్డి ప్రభుత్వంపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కేబినెట్ ఎలా పనిచేస్తుందో కూడా రేవంత్ రెడ్డికి తెలియదు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఫార్ములా ఈ రేసింగ్ వంటి అంశాలతో నాటకాలు ఆడుతున్నారు. నిజం నిలకడగా బయటపడుతుందని వ్యాఖ్యానించారు. ఇక కమీషన్ విచారణపై స్పందిస్తూ.. కక్ష సాధింపే ఈ విచారణ వెనుక ఉంది. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలా చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు హరీశ్ రావు సమాధానాలతోనే షాక్ అయ్యారు. వాళ్ల ఫీజ్‌లు ఎగిరిపోయాయని అన్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయ నేతల పరస్పర విమర్శలు మరింత వేడి పెంచుతున్నాయి.

# అమ్ములపొదిలోకి తేజస్ 2.0

- నెలాఖరుకల్లా అందుబాటులోకి ఎంకే1-ఏ రకం యుద్ధవిమానాలు
- దశలవారీగా 83 ఫైటర్లను సమకూర్చుకోనున్న వాయుసేన
- అత్యాధునిక రాడార్లతో పాటు ఎన్నో ప్రత్యేకతలు వీటి సొంతం
- ఇజ్రాయెల్ భాగస్వామ్యంతో భారత్‌లోనే అభివృద్ధి



పాకిస్తాన్‌తో ఉద్రిక్తలు తారస్థాయికి చేరిన వేళ మన వైమానిక పాటవం మరింత బలోపేతం కానుంది. తేలికరకం యుద్ధ విమానం తేజస్ తాలూకు అత్యాధునిక ఎంకే1-ఏ వేరియంట్ ఈ నెలాఖరుకల్లా ఎయిర్‌ఫోర్స్ అమ్ములపొదిలోకి చేరనుంది. దశలవారీగా మొత్తం 83 విమానాలు సమకూరనున్నాయి. ఇజ్రాయెల్‌కు చెందిన అత్యాధునిక ఏఈఎస్ఏ (యాక్టివ్ ఎలక్ట్రానికలీ స్కాన్డ్ అరే) రాడార్లతో వాటిని అత్యంత బలోపేతంగా తీర్చిదిద్దారు. ఇది ప్రపంచంలోనే అత్యంత మెరుగైన రాడార్ వ్యవస్థ. ఫలితంగా పాశ్చాత్య దేశాలకు చెందిన అత్యాధునిక యుద్ధ విమానాలకు తీసిపోని సామర్థ్యం తేజస్ ఎంకే1-ఏ సొంతమైనట్టు జెరూసలేం పోస్ట్ వార్తా సంస్థ వెల్లడించింది. ఇవి గతేడాదే అందుబాటులోకి రావాల్సి ఉండగా కీలక విడిభాగాల సరఫరా తదితరాల్లో ఆలస్యం వల్ల జాప్యమైంది. కాలం చెల్లుతున్న మిగ్-21, జాగ్వార్ యుద్ధ విమానాలను పూర్తిగా తేజస్‌లతో భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించడం తెలిసిందే. ప్రస్తుతం తొలి తరానికి చెందిన 40 తేజస్ యుద్ధ విమానాలు సేవలందిస్తున్నాయి. వాయుసేన వద్ద ప్రస్తుతం 31 ఫైటర్ స్క్వాడ్రన్లు మాత్రమే ఉన్నాయి. వీలైనంత త్వరగా వాటిని కనీసం 42కు పెంచుకోవాలన్నది లక్ష్యం. ఒక్కో స్క్వాడ్రన్‌లో 16 నుంచి 20 దాకా యుద్ధ విమానాలుంటాయి.

### ఇవీ ప్రత్యేకతలు

తేజస్ ఎంకే1-ఏలో అమర్చిన అత్యాధునిక ఏఈఎస్ఏ రాడార్ వ్యవస్థను ఇజ్రాయెల్ ప్రభుత్వ రంగ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఎల్టా సిస్టమ్స్ సంస్థ అభివృద్ధి చేసింది. తేజస్‌లో అమర్చిన అధునాతన ఎలక్ట్రానికల్ యుద్ధతంత్ర వ్యవస్థను కూడా ఎల్టాయే సరఫరా చేసింది. ఇజ్రాయెల్‌కే చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ రూపొందించిన అత్యాధునిక హెల్మెట్ మౌంటెడ్ డిస్‌ప్లే ఘర్షణల వేళ పైలట్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏఈఎస్ఏ వ్యవస్థ తదితరాలన్నింటినీ మేకిన్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా ఇజ్రాయెల్ భాగస్వామ్యంతో భారత్‌లోనే తయారు చేశారు. తేజస్ ఎంకే1-ఏకు ఇజ్రాయెల్ సమకూర్చిన పలు సాంకేతిక హంగులు ఆ దేశానికే చెందిన పలు యుద్ధవిమానాల్లో కూడా లేకపోవడం విశేషం. రఫేల్ యుద్ధ విమానాల్లోని రాడార్ గైడెడ్ డెర్బీ క్షిపణులను తేజస్‌ఎంకే1-ఏకు అమర్చనున్నారు. ఫలితంగా దాని యుద్ధపాటవం ఎన్నో రెట్లు పెరగనుంది. తేజస్ తాలూకు భావి వెర్షన్లు మరింత అధునాతనమైన కానార్డ్ వింగ్స్, ఎలక్ట్రానిక్ తదితర వ్యవస్థలు, మరింత మెరుగైన రేంజ్ వంటివాటిని సంతరించుకోనున్నట్టు జెరూసలేం పోస్ట్ తెలిపింది. తేజస్ మూడో వెర్షన్లను మరింత ఆధునీకరించేందుకు ప్రభుత్వ రంగ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నిత్యం శ్రమిస్తోంది. ఈ నేపథ్యంలో వాటికి అవసరమైన అధునాతన సాంకేతిక వ్యవస్థల సరఫరా కాంట్రాక్టుల కోసం ఇజ్రాయెల్‌తో పాటు ఫ్రాన్స్, అమెరికా ఆయుధ కంపెనీలు పోటీపడుతున్నాయి.

# జనాభా వృద్ధిలో భారీ తగ్గుదల

## పిల్లలా... వద్దులే!

## ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణి

## ఆర్థిక భారమే ప్రధాన కారణం

## ఐరాస అంతర్జాతీయ సర్వేలో వెల్లడి

ఒక్కరు ముద్దు, ఇద్దరు హద్దు, ఇకపై వద్దంటూ ఒకప్పుడు ప్రభుత్వాలే ముమ్మరంగా ప్రచారం చేశాయి. జనాభా అడ్డూఅదుపూ లేకుండా పెరిగిన రోజులవి. జనాభా వృద్ధి నానాటికీ నేలచూపులు చూస్తుండటం నేటికాలపు చేదు నిజం. భారత్ అనే కాదు, జనాభా వృద్ధిలో ప్రపంచమంతటా కనీవినీ ఎరగని రీతిలో భారీ తగ్గుదల నమోదవుతోంది! దాంతో వీలైనంత మందిని కనండని ప్రభుత్వాలే వేడుకుంటున్నాయి. కానీ ఫలితం మాత్రం పెద్దగా కన్పించడం లేదు. నానాటికీ చుక్కలనంటున్న జీవనవ్యయమే దీనికి ప్రధాన కారణమని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్‌పీఏ) సర్వే తేల్చింది. పునరు త్పాదనకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా దంపతుల మనోగతం తెలుసుకునేందుకు ఈ ఐరాస సంస్థ ప్రయత్నం చేసింది. ఇందుకోసం 14 దేశాల్లో 14 వేల జంటలపై అధ్యయనం జరిపింది. "అత్యధికులకు ఎక్కువమందిని కనాలని ఉన్నా ఆకాశాన్నంటున్న ఖర్చులకు భయపడుతున్నారు. పోషణ భారమవుతుందనే భయంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఒక్క సంతానానికే పరిమితమవుతున్నారు" అని తేల్చింది. తమ శాంపిల్ సంఖ్య చూసేందుకు చిన్నదిగా కనిపిస్తున్నా సర్వే ఫలితాలు మాత్రం కోట్లాది మంది మనోగతానికి అద్దం పడుతున్నాయని స్పష్టం చేసింది. ఈ ఏడాది చివరికల్లా మరో 50 దేశాల్లో సర్వే జరపాలని యూఎన్ఎఫ్‌పీఏ నిర్ణయించింది.

### ఇలా చేశారు

సర్వేలో సమాజంలోని అన్ని వర్గాల అభి ప్రాయాలూ సముచితంగా ప్రతిఫలించేలా యూఎన్ఎఫ్‌పీఏ జాగ్రత్తలు తీసుకుంది. భారత్, అమెరికా, బ్రెజిల్, మెక్సికో, ఇటలీ, హంగరీ, జర్మనీ, స్వీడన్, దక్షిణకొరియా, మొరాకో, నైజీరియా, దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్, ఇండోనేసియా దేశాలను ఎంచుకుంది. తద్వారా అన్ని ఖండాలకూ సరైన ప్రాతినిధ్యం ఉండేలా చూసింది. ప్రపంచ జనాభాలో మూడో వంతు ఈ దేశాల్లోనే ఉండటం విశేషం! పేద, వర్ధమాన, సంపన్న దేశాలను ఎంచుకుంది. జననాల రేటు అత్యల్పంగా, అత్యధికంగా ఉన్న దేశాలు తగినంతగా కవరయ్యేలా జాగ్రత్త పడింది. అల్పాదాయ, మధ్యతరగతి, సంపన్న జంటలుబీ యువ, మధ్యవయసు, 50 ఏళ్ల పైచిలుకు వారిని తగిన నిష్పత్తిలో ఎంపిక చేసుకున్నారు.

### ఇదీ తేలింది

సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురిలో ఒకరు ఎక్కువ మందిని కనాలని ఉన్నా అందుకు సాహసం చేయలేకపోయినట్టు



అంగీకరించారు. సంతాన లేమికి వంధ్యత్వాన్ని కారణంగా పేర్కొన్నది 12 శాతం మంది మాత్రమే! ఆర్థిక స్తోమత లేకపోవడం వల్లే పిల్లల్ని కనలేదని, లేదా రెండో సంతానానికి వెళ్లలే దని 39% మంది వాపోయారు. ఇలాంటివా రి సంఖ్య దక్షిణ కొరియాలో అత్యధికంగా (58 %), స్వీడన్‌లో అత్యల్పంగా (19%) ఉంది. ఎక్కువ మందిని కనాలని ఉన్నా అందుకు సాహసం చేయలేకపోయినట్టు 50 ఏళ్ల పై చిలుకు వారిలో సగం మందికి పైగా అంగీకరించారు. థాయ్‌లాండ్‌లో 19 శాతం మంది వంధ్యత్వాన్ని ప్రధాన కారణంగా చూపారు. తర్వాతి స్థానాల్లో అమెరికా (16 శాతం), దక్షిణాఫ్రికా (15 శాతం), నైజీరియా (14 శాతం), భారత్ (13 శాతం) ఉన్నాయి. ఆఫీసుకు వెళ్లి రావడానికే రోజుకు సగటున మూడు గంటలు పోతోందంటూ చాలా జంటలు ఆవేదన వెలిబుచ్చాయి. దాంతో పిల్లల బాగోగులు చూసుకునేంత సమయం లేదని వాపోయాయి. 40 ఏళ్ల కింద చాలా దేశాలు అధిక జనాభాతో సతమతమయ్యాయి. కానీ 2015 నుంచి జనాభా తగ్గుదలే పెను సమస్యగా మారుతూ వస్తోంది. ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సంక్షోభమిది. దీనికి తోడు చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య శరవేగంగా పెరుగుతుండటంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకి జారుతోంది

### భారత్‌లో కూడా..!

భారత్‌లో జనాభా 146.4 కోట్లకు చేరినట్టు యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక వెల్లడించింది. అయితే అన్ని దేశాల్లో మాదిరిగానే మన దేశంలోనూ జనాభా వృద్ధి నానాటికీ తగ్గిపోతోందని పేర్కొంది. జనాభా పెరుగుదల స్థిరంగా ఉండాలంటే సంతానోత్పత్తి రేటు సగటున ఒక్కో మహిళకు కనీసం 2.1 ఉండాలి. కానీ భారత్‌లో అది 1.9కి తగ్గినట్టు నివేదిక తెలిపింది.

### నివేదిక విశేషాలు...

ప్రపంచ దేశాలన్నింట్లోనూ అత్యధిక యువతతో భారత్ కళకళలాడుతోంది. జనాభాలో 24 శాతం 0-14 ఏళ్ల వయసు వారున్నారు. 10-19 ఏళ్లు 17 శాతం కాగా 24 శాతం మంది 10-24 ఏళ్ల వయసువారు. జనాభాలో ఏకంగా 68 శాతం పనిచేసే వయసులో (15-64) ఉన్నారు. 65 ఏళ్లు, ఆపైబడ్డ వృద్ధులు 7 శాతం. మహిళల్లో సగటు ఆయుప్రమాణం 74 ఏళ్లు కాగా పురుషుల్లో 71 ఏళ్లు. భారత్‌లో జనాభా మరో 40 ఏళ్ల పాటు పెరిగి 170 కోట్లకు చేరుకుంటుంది. అక్కడినుంచి తగ్గుముఖం పడుతుంది.

# ట్రంప్ 'ఫెడరల్' పరీక్ష!



వలసలను అరికట్టి తీరతానని వాగ్దానం చేసి గద్దెనెక్కిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందుకోసం ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నారు. క్యాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్‌ఏంజెలెస్ నగరంలోని ఒక ప్రాంతంలో అక్రమ వలసదారుల ఏరివేతకు వచ్చిన ప్రతిఘటన సాకుతో ఆరున్నర దశాబ్దాల తర్వాత ఆ రాష్ట్రం అనుమతి లేకుండా ఆదివారం కేంద్ర బలగాలను పంపారు. డెమాక్రటిక్ ఏలుబడిలోని ఆ రాష్ట్రానికి అలా సవాలు విసిరారు. దీన్ని తీవ్రంగా తప్పుబట్టిన గవ ర్నర్ గావిన్ న్యూసమ్‌ను అరెస్టు చేయిస్తానని, ఆ రాష్ట్రానికి నిధులు నిలిపేస్తానని హెచ్చరించారు. అందుకు ప్రతిగా క్యాలిఫోర్నియా నుంచి పన్నుల రూపంలో ఫెడరల్ ప్రభుత్వానికి వెళ్లే 8,000 కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేస్తామని న్యూసమ్ జవాబిచ్చారు. అంతేకాదు... చట్టవిరుద్ధంగా ఫెడరల్ బలగాలను పంపిన ట్రంప్ తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. మొత్తానికి అమల్లో ఉన్న వలస విధానంపై కొన్నేళ్లుగా అంతర్గతంగా రాజుకుంటున్న అసంతృప్తి క్యాలిఫోర్నియాలో భళ్లున బద్దలైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో సొంతంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోనే నాలుగో స్థానాన్ని ఆక్రమించగలిగిన క్యాలిఫోర్నియాలో అపరిమితమైన సంపద ఉన్నట్టే దాన్ని ఆశ్రయించి వలసలూ అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా మెక్సికో నుంచి ఏటా వచ్చే వేలాదిమంది అక్కడ చిన్నాచితకా పనులు చేసుకుంటూ పొట్టపోసుకుంటారు. స్థానికంగా ఉండే శ్వేత జాతి అమెరికన్లకు ఈ వలసలపై ఆగ్రహావేశాలున్నాయి. దీన్ని సకాలంలో సరిచేయటంలో డెమాక్రాట్లు విఫలమైన కారణంగానే ట్రంప్ వంటి దూకుడైన నేత అమెరికా రాజకీయాల్లో ఆవిర్భవించారు. వర్తమాన స్థితిని ఇలాగే కొనసాగనీయదల్చుకుంటే ట్రంప్ ప్రత్యేకతేముంది? దీన్ని సాకుగా తీసుకుని మరింత ముందుకు చొచ్చుకుపోయేందుకు ఆయన రెడీ అయ్యారు. అలబామాలో పౌర హక్కుల యాత్రకు అక్కడి ప్రభుత్వం ఆటంకం కలిగించవచ్చునన్న సంశయంతో ఆరున్నర దశాబ్దాల క్రితం అప్పటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ గవర్నర్ అనుమతి లేకుండా ఫెడరల్ బలగాలను పంపారు. ఇంకా వెనక్కివెళ్తే 1860ల్లో అప్పటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఈ మాదిరే బలగాలను తరలించిన ఉదంతం ఉంది. ఎన్నడో 1807లో అమెరికాలో తిరుగుబాటు చట్టాన్ని రూపొందించారు. ఏ రాష్ట్రమైనా ఫెడరల్ ప్రభుత్వంపై తిరగబడి ఆత్యయిక స్థితి ఏర్పడితే మెరైన్‌లను రంగంలోకి దించి వాటిని అణిచేయటం దీని ఉద్దేశం. అప్పట్లో అంతర్యుద్ధాలూ, కొన్ని రాష్ట్రాలు జట్టుకట్టి ఫెడరల్ సర్కారుపై తిరుగుబాటుకు సిద్ధపడటం వగైరా పరిస్థితులను ఎదుర్కొనటానికి ఈ చట్టం తీసుకొచ్చారు. అయితే ఈ అరవయ్యేళ్లలోనూ ఫెడరల్ బలగాలను పంపాల్సిన సందర్భాలు రాలేదని కాదు. 1992లో రోడ్నీ కింగ్ అనే నల్లజాతీయుణ్ణి అత్యంత దారుణంగా హింసించిన కేసులో పోలీసులు నిర్దోషులని తీర్పు వెలువడినప్పుడు ఇదే లాస్ ఏంజెలెస్ దాదాపు వారంరోజుల పాటు అట్టుడికిపోయింది. 50 మంది మరణించటంతో పాటు వందలాది భవంతులు ధ్వంస మయ్యాయి. వేలాది కార్లకు నిప్పుపెట్టారు. ఇప్పుడలా కాదు. నగరంలోని ఒక బ్లాక్‌లో దాదాపు 200 మంది మెక్సికన్ కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. కార్లు తగలబెట్టడం, లూటీలు, ఫెడరల్ భవంతులపై రాళ్లు రువ్వటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. క్యాలిఫోర్నియా పోలీ సులే చాలావరకూ అదుపులోకి తెచ్చారు. ఆ ఆందోళన పెద్దగా విస్తరించింది కూడా లేదు. కానీ ట్రంప్ దీన్ని వదలదల్చుకోలేదు. 2020లో తన తొలి ఏలుబడి కాలంలో నల్లజాతీయుడు జార్జి ఫ్లాయిడ్‌ను శ్వేతజాతి పోలీసులు ఊపిరాడకుండా చేసి హతమార్చిన ఉదంతం సమయంలో తీవ్ర హింస చెలరేగినా ట్రంప్ ముందుకు కదల్లేకపోయారు. ఆనాటి రక్షణమంత్రి మార్క్ ఏస్పర్, సైనిక బలగాల చీఫ్, అటార్నీ జనరల్ ఫెడరల్ బలగాలను పంపటం ప్రమాదకరమని వారించారు. అందుకే ఈసారి అలాంటివారిని దూరంకొట్టి నిర్విచక్షణగా తనకు మద్దతునిచ్చేవారిని చేరదీశారు. ఇప్పుడు క్యాలిఫోర్నియాకు కేంద్ర బలగాలను పంపాలని నిర్ణయించగానే రక్షణమంత్రి హెగ్సెత్, అటార్నీ జనరల్ బోండీ మద్దతుగా నిలిచారు. ట్రంప్ పని సులభమైంది. రెండోసారి అధికారంలోకొచ్చాక చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్న విధానాన్ని ట్రంప్ పాటిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్ నరమేధాన్ని నిరసిస్తూ విశ్వవిద్యాలయాల్లో చెలరేగిన ఉద్యమం విషయంలో ఆయన ఏం చేశారో ప్రపంచమంతా చూసింది. అందులో పాల్గొన్నవారిని దేశద్రోహులుగా పరిగణించి, సంకెళ్లువేసి జైళ్లకు తరలించటం, దేశం నుంచి గెంటేయటం రివాజుగా మారింది. ప్రస్తుత క్యాలిఫోర్నియా అల్లర్లపైనా ఆయన ఆ వైఖరే తీసుకున్నారు. అసలు తిరుగు బాటు చట్టం అమలును ప్రకటించకుండానే, గవర్నర్‌కు వర్తమానం పంపకుండానే 2,000 మంది బలగాలను అక్కడికి తరలించటం అమల్లోవున్న సంప్రదాయాలను ధిక్కరించటమే! ఏ పార్టీకి చెందిన దేశాధ్యక్షులైనా గతంలో ఇలాంటి దుస్సాహసానికి దిగలేదు. కానీ ఉన్న అధికారాలను మాత్రమే కాదు... ఎక్కడాలేని, ఏనాడూ ఎవరూ వినియోగించని అధికారాలను సైతం దబాయించి అమలు చేయించే నైజం ట్రంప్‌ది. లాస్ ఏంజెలెస్ అల్లర్ల వంటివి ట్రంప్‌కు చేజేతులా ఆ అవకాశాన్నిస్తున్నాయి. అక్కడ చెలరేగిన హింస, అందులో మెక్సికన్ జాతీయ జెండాల ప్రదర్శన స్థానికుల్లో ఆగ్రహావేశాలను రగిలించాయి. విద్వేషాన్ని పెంచాయి. హింసతో దేన్నయినా సాధించు కోవచ్చన్న మనస్తత్వం వికటిస్తుందని ఉద్యమకారులు తెలుసుకోవటం అవసరం. పరిస్థితిని అదుపు చేయటానికి క్యాలిఫోర్నియా ప్రభుత్వానికి సహకరించటమే వారికి శ్రేయస్కరం.

నేటి ప్రభాత సూర్య జాతీయ తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# ఇది చట్టబద్ధ హత్య!

## (విశ్లేషణ)

పొట్ట చేతబట్టుకుని గల్ఫ్ దేశాలకు వలసపోయే కార్మికుల విషాద గాథలు మనకు కొత్తగాదు. జీవితాలు సవ్యంగా వెళ్తే సరేగానీ... ఒకసారంటూ సమస్యల్లో చిక్కుకుంటే అక్కడ నరకం చవి చూడక తప్పదని తరచు వెల్లడయ్యే ఘోర ఉదంతాలు చెబుతాయి. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబూధాబీలో చేయని నేరానికి ఉరికంబం ఎక్కిన ఉత్తరప్రదేశ్ యువతి షెహజాదీ ఉదంతం మరింత దారుణమైనది. నాలుగు నెలల శిశువును హత్య చేసిందని ఆరోపిస్తూ మోపిన కేసులో ఆమె వాదనలన్నీ అరణ్య రోదనలు కాగా చివరకు గత నెల 15న అక్కడి ప్రభుత్వం ఆ యువతి ఉసురు తీసింది. జవాబుదారీతనం ఏమాత్రం లేని వ్యవస్థలతో నిండిన యూఏఈలో వలస కార్మికులకు వీసమెత్తు విలువుండదు. వారి ప్రాణాలకు పూచీ ఉండదు. కానీ మన దేశం నుంచి వలసపోయే వారిలో అత్యధికులు ఎంచుకునేది యూఏఈనే. ఒక లెక్క ప్రకారం అక్కడ 35 లక్షలకు పైగా భారతీయ వలస కార్మికులున్నారు. ఆ దేశ జనాభాలో వీరి వాటా దాదాపు 33 శాతం. ఈ కార్మికుల్లో అత్యధికులు నివసించేది అబూధాబీలోనే. వలస కార్మికుల రక్షణ కోసం మన దేశం చర్యలు తీసుకుంటున్న మాట వాస్తవమే అయినా అవి చాలినంతగా లేవు. మనకు యూఏఈతో ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలున్నాయి. ప్రవాసీ బీమా యోజన కింద తప్పనిసరి ఇన్సూరెన్స్ పథకం ఉంది. కార్మికుల హక్కులు కాపాడటానికీ, వలసల క్రమబద్ధీకరణకూ ఈ-మైగ్రేట్ వ్యవస్థ ఉంది. కానీ ఇవేవీ షెహజాదీని కాపాడలేకపోయాయి. చిన్ననాడు ముఖంపై కాలిన గాయాలవల్ల ఏర్పడ్డ మచ్చలను తొలగించుకోవాలని ఆరాటపడి ఆమె ఒక మాయగాడి వలలో చిక్కుకుంది. యూఏఈలో ఉన్న తన బంధువుల ద్వారా అక్కడ ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవచ్చని అతగాడు నమ్మించి షెహజాదీ నుంచి రూ. 3 లక్షలు, బంగారు నగలు తీసుకుని ఆమెను 2021 చివరిలో అబూధాబీకి పంపాడు. శస్త్రచికిత్స మాట వదిలి ఒక ఇంట్లో పని మనిషిగా చేర్చాడు. ఆ ఇంటి యజమాని భార్య ఒక శిశువుకు జన్మనిచ్చాక అదనంగా శిశు సంరక్షణ భారం కూడా పడింది. నాలుగు నెలలున్న శిశువు వ్యాక్సిన్ వికటించి మరణిస్తే షెహజాదీపై హత్యా నేరం మోపారు. 2022 డిసెంబర్‌లో ఈ ఘటన జరిగిన నాటి నుంచీ దర్యాప్తు పేరుతో ఆమెను జైలు పాలు చేసిన పోలీసులు 2023 ఫిబ్రవరిలో లాంఛనంగా అరెస్టు చేశారు. కోర్టులో విచారణ తంతు నడిపించి ఆమెను దోషిగా తేల్చారు. ఈ క్రమమంతా మన ప్రభుత్వ యంత్రాంగం, యూఏఈలోని మన రాయబార కార్యాలయం ఏం చేశాయన్నదే ప్రశ్న. శిశు మరణానికి కారణం స్పష్టంగా కనబడు తోంది. ఒక్కోసారి వ్యాక్సిన్లు శిశు వులకు ప్రాణాంతకం కావటం అసాధారణమేమీ కాదు. ఆ మరణం వ్యాక్సిన్ వల్ల జరిగిందా లేక షెహజాదీయే శిశువుకు హాని తలపెట్టిందా అన్నది పోస్టు మార్టం జరిపితే వెల్లడయ్యేది. కానీ ఆ శిశువు తండ్రి అందుకు ఒప్పుకోలేదట. కనుక షెహజాదీని కోర్టులు దోషిగా నిర్ధారించాయి! సరైన ప్రయత్నాలు జరిపివుంటే న్యాయం జరిగేదేమో! రాష్ట్రపతి, ప్రధాని మొదలుకొని అన్ని స్థాయుల్లోనూ మొరపెట్టుకుంటూనే ఉన్నామని, వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నామని కానీ సరైన స్పందన లేదని షెహజాదీ తండ్రి షబ్బీర్ ఖాన్ అంటున్నారు. ఆఖరికి తమ కుమార్తె బతికుందో లేదో చెప్పమని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆమె తండ్రి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిస్తే తప్ప నిజమేమిటో వెల్లడి కాలేదు. శస్త్ర చికిత్స కోసం వెళ్లిన యువతిని బలవంతంగా పనికి కుదుర్చుకోవటమేగాక ఆమెపై హత్యా నేరం మోపటం, కింది కోర్టు విధించిన శిక్షను ఉన్నత న్యాయస్థానం కనీస ఆలోచన లేకుండా ఖరారు చేయటం అమానవీయం. ప్రభుత్వం అంతకన్నా బాధ్యతారహితంగా వ్యవహరించింది. గత నెల 15న మరణశిక్ష అమలు చేయగా, 17న రివ్యూ పిటిషన్ దాఖలైనప్పుడు సైతం కేసును పరిశీ లిస్తున్నామన్న జవాబే ఇచ్చింది. మరణశిక్ష అమలైనట్టు 28నగానీ మన రాయబార కార్యాలయానికి చెప్పలేదు. కేసు విషయంలో చేయగలిగిందంతా చేశామని మన విదేశాంగ శాఖ వివరిస్తోంది. ఆమె తరపున క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేయించామని, చట్టాలు కఠినంగా ఉండటంతో కాపాడలేక పోయామని అంటున్నది. కానీ రెండేళ్లుగా నలుగుతున్న ఈ కేసు ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘం, ఇతరత్రా హక్కుల సంఘాల దృష్టికి వెళ్లిందో లేదో తెలియదు. ఉసురు తీసేముందు చివరి కోరికగా తల్లిదండ్రులతో మాట్లాడించినా అది రెండు నిమిషాల ముచ్చటే అయింది. సంపన్నవంతమైన దేశంలో కాయకష్టం చేస్తే మంచి సంపాదన ఉంటుందని భావించి చాలా మంది అక్కడికి వెళ్తుంటారు. కానీ 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో అత్యంత దారుణమైన పరి స్థితుల్లో పనిచేయాలని, అక్కడ అమల్లోవున్న కఫాలా వ్యవస్థ ప్రకారం వారి వీసాలు యజమానులకు అనుసంధానించి వస్తాయని, దిగినవెంటనే వారు పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుంటారని, అందువల్ల మరోచోట పని వెదుక్కోవటం అసాధ్యమని చాలామందికి తెలియదు. అధిక గంటలు పనిచేయించుకోవటం, వేతనాలు ఎగ్గొట్టడం, సామాజిక భద్రత పథకాలు లేకపోవటం వలస కార్మి కుల బతుకును దుర్భరం చేస్తోంది. ఈ విషయంలో యూఏఈతో మాట్లాడి తగిన చట్టాలు అమలయ్యేలా చూడటం, అక్కడ క్రిమినల్ కేసుల్లో చిక్కుకున్న మన కార్మికుల వివరాలు ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావటం అవసరమని చెప్పాలి.వలసపోయే కార్మికులకు అక్కడ పొంచివుండే ప్రమాదాల గురించి అవగాహన పెంచాలి. షెహజాదీని కాపాడుకోలేక పోయినా, ఆ స్థితి మరెవరికీ రాకుండా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# పాకిస్థాన్‌పై జైశంకర్ తీవ్ర వ్యాఖ్యలు

## ఒసామా బిన్ లాడెన్ అక్కడ ఎలా ఉండగలిగాడని ప్రశ్న

ఒసామా బిన్ లాడెన్‌కు పాకిస్థాన్ సురక్షిత ఆశ్రయంగా మారిందని జైశంకర్ విమర్శ

ఉగ్రవాదం ప్రపంచ దేశాల సమస్య, కేవలం భారత్-పాక్ అంశం కాదని స్పష్టీకరణ

పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరి, మీడియా తీరుపై విదేశాంగ మంత్రి అసంతృప్తి

సమస్యల పరిష్కారానికి యుద్ధాలు మార్గం కాదని, చర్చలకే భారత్ ప్రాధాన్యత

ఐరోపా కంపెనీలకు చైనా కంటే భారత్ ఎంతో మెరుగైన, సురక్షితమైన భాగస్వామి



ఢిల్లీ: భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదానికి పాకిస్థాన్ సురక్షిత స్థావరంగా మారిందని, ఒసామా బిన్ లాడెన్ వంటి అంతర్జాతీయ ఉగ్రవాది సైనిక నగరంలో ఏళ్ల తరబడి ఎలా ఉండగలిగాడని ఆయన ప్రశ్నించారు. ఐరోపా పర్యటనలో భాగంగా బ్రస్సెల్స్‌లో 'యూరాక్టివ్' అనే వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జైశంకర్ పలు కీలక అంశాలపై భారత వైఖరిని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల మీడియా భారత్-పాక్ సంబంధిత విషయాల్లో అనుసరిస్తున్న తీరును కూడా ఆయన తప్పుపట్టారు.

ఉగ్రవాదంపై పాకిస్థాన్‌ను నిలదీసిన జైశంకర్

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ వైఖరిని ఎండగడుతూ, "ఒసామా బిన్ లాడెన్ అనే వ్యక్తి గురించి మీ అందరికీ తెలుసు. అతను పాకిస్థాన్‌లోని ఒక సైనిక నగరంలో సంవత్సరాల పాటు ఎలా నివసించగలిగాడు? ఈ విషయాన్ని ప్రపంచం లోతుగా అర్థం చేసుకోవాలి. ఇది కేవలం భారత్-పాకిస్థాన్ మధ్య ఉన్న సమస్య మాత్రమే కాదు, ఇది ప్రపంచ ఉగ్రవాదానికి సంబంధించిన అంశం. ఈ ఉగ్రవాదమే రేపు మిమ్మల్ని కూడా వెంటాడుతుంది" అని జైశంకర్ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ వంటి విషయాలను కూడా పశ్చిమ దేశాల మీడియా కేవలం భారత్-పాక్ సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసిందని ఆయన విమర్శించారు.

పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరిపై ఘాటు విమర్శలు

రష్యాపై ఆంక్షలు, అంతర్జాతీయ సూత్రాల గురించి మాట్లాడుతున్న పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరిని జైశంకర్ తూర్పారబట్టారు. "విభేదాలను యుద్ధాలు పరిష్కరిస్తాయని మేము నమ్మం. యుద్ధభూమి నుంచి పరిష్కారాలు వస్తాయని కూడా మేము భావించడం లేదు. అయితే, ఏం చేయాలో ఇతరులకు చెప్పడం మా పని కాదు, కానీ పరిష్కార ప్రక్రియలో మేం భాగస్వాములం అవుతాం" అని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి దేశం తమ అనుభవాలు, చరిత్ర, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని తటస్థ వైఖరి తీసుకోవాలి. భారత్ ఏర్పడిన తొలినాళ్లలో పాకిస్థాన్ ఆక్రమణదారులను పంపడంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అప్పట్లో దీనికి పశ్చిమ దేశాలే పూర్తిగా మద్దతు పలికాయి. అలాంటి దేశాల్లో చాలా వరకు ఇప్పుడు అంతర్జాతీయ సూత్రాల గురించి గొప్పగా చర్చించాలనుకుంటున్నాయి. నేను ఒక్కటే చెప్పదలుచుకున్నాను.. మీ గతాన్ని ఓసారి గుర్తుకు తెచ్చుకోమని అడగడానికి మాకు సరైన కారణం ఉంది" అంటూ జైశంకర్ చురకలంటించారు.

మారుతున్న ప్రపంచ రాజకీయాలు, ఐరోపా పాత్ర

ఐరోపాలోని మారుతున్న భౌగోళిక రాజకీయాలపై మాట్లాడుతూ, "ఐరోపా తన సొంత ప్రయోజనాలు, సామర్థ్యం, ప్రపంచవ్యాప్త సంబంధాల ఆధారంగా మరిన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు కేవలం మాటలకే పరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం వంటివి ఇప్పుడు ఐరోపాలో ఆచరణలోకి వస్తున్నాయని వింటున్నాను. బహుళ ధ్రువ ప్రపంచంలో మా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికే నేను ఇక్కడికి వచ్చాను" అని జైశంకర్ తెలిపారు.

అమెరికాతో సంబంధాలపై స్పష్టత

అమెరికాతో సంబంధాలు, మాజీ అధ్యక్షుడు ట్రంప్ గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, "మా దేశ ప్రయోజనాలను కాపాడే ప్రతి సంబంధాన్ని మేము ముందుకు తీసుకెళ్తాము. అమెరికా అత్యంత ముఖ్యమైన దేశం. అది ఏదో ఒక వ్యక్తి అధ్యక్షుడిగా ఉండటం వలనో, మరో వ్యక్తి వలనో కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

చైనా కన్నా భారత్ నమ్మకమైన భాగస్వామి

పంపిణీ వ్యవస్థల్లో ఎదురయ్యే రిస్క్‌ను తగ్గించుకోవడానికి భారత్‌ను ఎంచుకుంటున్న అనేక ఐరోపా కంపెనీల ప్రతినిధులను తాను కలిశానని జైశంకర్ చెప్పారు. "చాలా కంపెనీలు తమ డేటా ఎక్కడ భద్రంగా ఉంటుందనే దానిపై చాలా అప్రమత్తంగా ఉన్నాయి. డేటాను కేవలం సామర్థ్యం ఉన్న చోటే కాకుండా, నమ్మకంగా, సురక్షితంగా ఉండే ప్రదేశంలోనే ఉంచాలనుకుంటున్నాయి. మీరు సౌకర్యవంతంగా ఉండలేని వ్యక్తుల చేతిలో మీ డేటాను ఉంచాలనుకుంటారా?" అని ప్రశ్నిస్తూ, చైనా కంటే భారత్ ఎంతో నమ్మకమైన, సురక్షితమైన భాగస్వామి అని ఆయన పరోక్షంగా సూచించారు.

# ఎలాన్ మస్క్ యూటర్న్.. ట్రంప్‌పై చేసిన పోస్టులపై బిలియనీర్ పశ్చాత్తాపం!

గత వారం వ్యాఖ్యలు హద్దు మీరాయన్న బిలియనీర్

ట్రంప్‌పై పోస్టులు అత్యుత్సాహమేనని ఎక్స్ వేదికగా పోస్ట్

ప్రభుత్వ వ్యయ ప్రతిపాదన విమర్శలతో మొదలైన గొడవ

వివాదం తగ్గించేందుకే మస్క్ తాజా ప్రకటన అని విశ్లేషకుల భావన




ఢిల్లీ: ప్రముఖ బిలియనీర్, వ్యాపారవేత్త ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తాను చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టుల పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య ఆన్‌లైన్‌లో తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగిన కొద్ది రోజులకే మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గత వారం ట్రంప్‌పై తాను చేసిన వ్యాఖ్యలు "హద్దు మీరాయని" మస్క్ అంగీకరించారు. "గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన కొన్ని పోస్టుల పట్ల విచారిస్తున్నాను. అవి హద్దు మీరాయి" అని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పేర్కొన్నారు. రోజుల తరబడి సాగిన బహిరంగ వాగ్వాదం తర్వాత ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంగా ఈ ప్రకటన అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదం ఓ ప్రధాన ప్రభుత్వ వ్యయ ప్రతిపాదనపై మస్క్ చేసిన విమర్శలతో ప్రారంభమైంది. ఈ విమర్శలు ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపించడంతో ట్రంప్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చింది. దీని తర్వాత మస్క్ వరుస పోస్టులు చేశారు. వీటిలో కొన్ని తీవ్రమైన ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ట్రంప్‌ను జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ముడిపెడుతూ చేసిన ఓ వివాదాస్పద పోస్ట్‌ను మస్క్ తొలగించారు. ఇది రాజీ దిశగా వేసిన పాక్షిక అడుగుగా పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వ విధానాలు, వ్యయాలపై వీరిద్దరి మధ్య లోతైన విభేదాలు ఉన్నట్లు ఈ సంఘటన ప్రతిబింబించింది. కొత్త బిల్లు ఫెడరల్ లోటును మరింత తీవ్రతరం చేసి, దేశాన్ని రుణ సంక్షోభం వైపు నెట్టగలదని మస్క్ హెచ్చరించారు. అయితే, వాషింగ్టన్‌లో తన కుమారుడి పదవీకాలంలో ఒత్తిడి కారణంగానే ఇలా ప్రవర్తించారని ఆయన తండ్రి ఎరాల్ మస్క్ వ్యాఖ్యానించారు. ఇరుపక్షాలు సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయనడానికి సంకేతంగా మస్క్ తాజా ప్రకటనలను విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇలాంటి ఉన్నత స్థాయి వ్యక్తుల మధ్య వివాదాలు ప్రజాభిప్రాయాన్ని మాత్రమే కాకుండా, పెట్టుబడి సెంటిమెంట్లను, రాజకీయ పొత్తులను కూడా ప్రభావితం చేయగలవని వారు పేర్కొంటున్నారు. ఈ క్షమాపణ వారి బహిరంగ వైరం ముగింపునకు గుర్తు అవుతుందో లేదో చూడాలి.

# అమెరికాలో ఇమ్మిగ్రేషన్ వివాదం.. లాస్ ఏంజిల్స్ నుంచి పలు నగరాలకు పాకిన నిరసనలు!

లాస్ ఏంజిల్స్‌లో ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడులతో మొదలైన ఆందోళనలు


అమెరికాలోని డజన్ల కొద్దీ నగరాలకు వేగంగా వ్యాపించిన నిరసనలు

ట్రంప్ ప్రభుత్వ కఠిన బహిష్కరణ వ్యూహంపై తీవ్ర ఉద్రిక్తతలు

శాంతిభద్రతల కోసం కాలిఫోర్నియాకు 2000 మంది నేషనల్ గార్డ్ దళాలు

సైన్యం మోహరింపు చర్యను తీవ్రంగా విమర్శించిన కాలిఫోర్నియా గవర్నర్

వందలాది నిరసనకారుల అరెస్ట్, ఇరువర్గాలకు గాయాలు



అమెరికా: అమెరికాలో ఫెడరల్ ప్రభుత్వం చేపట్టిన ఇమ్మిగ్రేషన్ దాడులు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. లాస్ ఏంజిల్స్‌లో మొదలైన నిరసనలు ఇప్పుడు దేశవ్యాప్తంగా పలు నగరాలకు వేగంగా విస్తరిస్తున్నాయి. ట్రంప్ పరిపాలన అనుసరిస్తున్న కఠిన వలసదారుల బహిష్కరణ వ్యూహమే ఈ ఆందోళనలకు కారణమని తెలుస్తోంది. పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు కాలిఫోర్నియాలో నేషనల్ గార్డ్‌ను మోహరించడం వివాదాస్పదంగా మారింది. ఈ నెల 6న ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు లాస్ ఏంజిల్స్‌లోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారులుగా అనుమానిస్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా నిరసనలు ప్రజ్వరిల్లాయి. తొలుత లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని ఐదు బ్లాకుల ప్రాంతంలో శాంతియుతంగా ప్రారంభమైన ప్రదర్శనలు, అనతికాలంలోనే హింసాత్మకంగా మారాయి. నిరసనకారులకు, లాస్ ఏంజిల్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎల్‌ఏపీడీ), ఐసీఈ అధికారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జూన్ 7 నాటికి ఈ ఆందోళనలు సమీప నగరాలైన పారామౌంట్, కాంప్టన్‌లకు కూడా వ్యాపించాయి. నిరసనకారులు పెద్ద ఎత్తున గుమిగూడి ట్రాఫిక్‌ను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో స్థానిక అధికారులు దీనిని చట్టవిరుద్ధమైన సమావేశంగా ప్రకటించి, నిరసనకారులను తక్షణమే అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. పెరుగుతున్న అశాంతిని అదుపులోకి తెచ్చేందుకు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను ఫెడరల్ నియంత్రణలోకి తీసుకున్నారు. సుమారు 2,000 మంది సైనికులను, అందులో 700 మంది మెరైన్లను కూడా శాంతిభద్రతల పరిరక్షణ కోసం లాస్ ఏంజిల్స్ ప్రాంతానికి తరలించారు. అయితే, ట్రంప్ చర్యను కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్య అని, సైన్యాన్ని ఉపయోగించడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుందని ఆయన హెచ్చరించారు. పౌర హక్కుల కార్యకర్తలు, వలసదారుల మద్దతు బృందాలు కూడా ప్రభుత్వ వైఖరిని రాజకీయ ప్రేరేపితమైన, నిరంకుశమైన చర్యగా అభివర్ణించాయి. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన దాడులు, ఘర్షణల వార్తలు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాపించడంతో వలసదారుల సమూహాల్లో ఆందోళన పెరిగింది. ఫలితంగా లాస్ ఏంజిల్స్ వెలుపల కూడా డజన్ల కొద్దీ నగరాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. ఇప్పటివరకు వందలాది మంది ప్రదర్శనకారులను అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ ఘర్షణల్లో నిరసనకారులు, భద్రతా సిబ్బందితో సహా పలువురు గాయపడినట్లు తెలిసింది. ఈ పరిణామాల వెనుక బలమైన రాజకీయ నేపథ్యం కూడా ఉంది. 2024 నవంబర్ లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత లాస్ ఏంజిల్స్ నగరం తమను తాము శాంక్చ్యువరీ నగరం(వలసదారులకు ఆశ్రయం కల్పించే నగరం)గా ప్రకటించుకుంది. ఇలాంటి శాంక్చ్యువరీ నగరాలను లక్ష్యంగా చేసుకోవడం, వ్యతిరేకతను అణచివేసేందుకు సైనిక శక్తిని ఉపయోగించడం వంటి ట్రంప్ విధానాలు రాష్ట్ర, స్థానిక నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ఎటు దారితీస్తాయోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ పరిపాలన ఇమ్మిగ్రేషన్ విధానాలు, దేశవ్యాప్తంగా కార్యకర్తల నుంచి వస్తున్న ప్రతిస్పందన భవిష్యత్తులో ఎలా ఉండబోతుందో చూడాలి.

# ఉగ్రవాది కంటే హీనంగా!







అమెరికాలో భారత విద్యార్థిపై పోలీసుల కర్కశత్వం అమెరికాలో భారతీయులకు పదేపదే అవమానాలు ఎదురవుతున్నా.. కేంద్రంలోని బీజేపీ సర్కారులో మాత్రం చలనం రావటం లేదు. ట్రంప్ రెండో పర్యాయం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించివేసే సమయంలో భారత పౌరులకు సంకెళ్లు వేయడంపై దుమారం రేగిన విషయం తెలిసిందే. కింద పడేసి, చేతులు వెనక్కివిరిచి బేడీలు వేసిన పోలీసులుఅక్రమంగా దేశంలోకి వస్తే ఉపేక్షించబోమన్న అమెరికాఅగ్రరాజ్యంలో భారత పౌరులకు పదేపదే అవమానాలుఆత్మగౌరవం కాపాడటంలో ప్రధాని విఫలం: జైరాం రమేశ్న్యూఢిల్లీ, జూన్ 10: అమెరికాలో భారతీయులకు పదేపదే అవమానాలు ఎదురవుతున్నా.. కేంద్రంలోని బీజేపీ సర్కారులో మాత్రం చలనం రావటం లేదు. ట్రంప్ రెండో పర్యాయం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించివేసే సమయంలో భారత పౌరులకు సంకెళ్లు వేయడంపై దుమారం రేగిన విషయం తెలిసిందే. తాజాగా ఓ భారత విద్యార్థిపై అమెరికా పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరేకంగా అమెరికాలోకి ప్రవేశించావని చెప్తూ ఎయిర్‌పోర్టులో భారత విద్యార్థిని నేలపై పడేసి, చేతులు వెనక్కి విరిచి బేడీలు వేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

### భారత కాన్సులేట్ ఏం చేస్తున్నది?

ఉగ్రవాదులను కూడా ఇంత హీనంగా అమెరికాలో అరెస్టు చేయటం చూడలేదని ఘటనలో ప్రత్యక్ష సాక్షి, ప్రవాస భారతీయుడు కునాల్ జైన్ వాపోయారు. అమెరికాలో అప్పుడే అడుగుపెట్టిన ఒక భారతీయ విద్యార్థి పట్ల అమెరికా వ్యవహరించిన తీరు తనను తీవ్రంగా కలిచివేసిందని ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఉగ్రవాదులను కూడా అమెరికాలో ఈ విధంగా అరెస్టు చేయటం చూడలేదు. నేను నిస్సహాయుడిగా ఉండిపోయాను. నా మనసు ముక్కలైంది. ఇది మానవ విషాదం ' అంటూ కునాల్ జైన్ వివరించారు. 'అమెరికాకు ఎందుకు వచ్చాడన్నది అతడు సరిగా వివరించలేదు. దాంతో పోలీసులు అతడి పట్ల దారుణంగా వ్యవహరించారు. అతనితో హిందీలో మాట్లాడేందుకు ఎవర్నీ అనుమతించలేదు. న్యాయ సహాయం కూడా నిరాకరించటం బాధాకరం' అని కునాల్ జైన్ చెప్పారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ 3 లేదా 4 జరుగుతున్నప్పుడు సదరు వ్యక్తులకు సాయం చేయడానికి భారత కాన్సులేట్ ఎందుకు ముందుకు రావటం లేదని ఆయన ప్రశ్నించారు.

### వీసాల దుర్వినియోగాన్ని ఉపేక్షించం: అమెరికా ఎంబసీ

నెవార్క్ ఎయిర్‌పోర్ట్‌లో భారతీయ విద్యార్థికి ఎదురైన ఘటనపై భారత్‌లోని అమెరికా ఎంబసీ స్పందించింది. చట్టబద్ధంగా వచ్చే ప్రయాణికులకు మాత్రమే తమ దేశంలోకి ప్రవేశం ఉంటుందని, వాళ్లకు మాత్రమే వెల్‌కం చెబుతామని పేర్కొంది. దేశంలోకి అక్రమ ప్రవేశాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, అమెరికా చట్టాన్ని ఉల్లంఘించడాన్ని సహించబోమని అమెరికా తెలిపింది. న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్‌పై సంబంధిత వర్గాలతో మాట్లాడుతున్నట్టు తెలిపింది. భారత పౌరుల సంక్షేమానికి కాన్సులేట్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నది.

### మోదీ మౌనమేల?: కాంగ్రెస్

అమెరికాలో భారతీయులకు జరుగుతున్న అవమానాలపై విపక్ష కాంగ్రెస్ మండిపడింది. తాజా ఘటనపై ప్రధాని మోదీ వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికాలో భారతీయులకు పదే పదే అవమానాలు జరుగుతున్నా ప్రధాని మోదీ మౌన ముద్ర వహిస్తున్నారని, భారతీయుల ఆత్మగౌరవం కాపాడటంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ విమర్శించారు. మంగళవారం ఆయన 'ఎక్స్'లో స్పందిస్తూ, 'భారత్-పాక్ కాల్పుల విరమణ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ప్రకటించటం దేశ చరిత్రలోనే మొదటిసారి. భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చి కాల్పుల విరమణ ప్రకటించేలా చేశానని అమెరికా అధ్యక్షుడు స్వయంగా ప్రకటించారు. దీనిపై ప్రధాని మోదీ మాట్లాడటం లేదు. అలాగే అమెరికాలో భారతీయులపై దురాగతాలు జరుగుతున్నా.. ట్రంప్‌తో మాట్లాడే ధైర్యం చేయటం లేదు' అని విమర్శించారు.

## రెండు ఎద్దుల మధ్య ఫైట్.. తర్వాత ఏం జరిగిందంటే?



ఒక వీధిలో రెండు ఎద్దులు పోట్లాడుకున్నాయి. ఒక వృద్ధుడు వాటికి దగ్గరగా మెట్ల వద్ద ఉన్నాడు. ఆ ఎద్దులను తరిమేందుకు ప్రయత్నించాడు. అయితే ఒక్కసారిగా ఒక ఎద్దు అతడిపైకి దూసుకొచ్చింది. ఎద్దు దాడిలో కిందపడిన ఆ వృద్ధుడు మరణించాడు. జైపూర్: ఒక వీధిలో రెండు ఎద్దులు పోట్లాడుకున్నాయి. ఒక వృద్ధుడు వాటికి దగ్గరగా మెట్ల వద్ద ఉన్నాడు. ఆ ఎద్దులను తరిమేందుకు ప్రయత్నించాడు. అయితే ఒక్కసారిగా ఒక ఎద్దు అతడిపైకి దూసుకొచ్చింది. ఎద్దు దాడిలో కిందపడిన ఆ వృద్ధుడు మరణించాడు.) ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని కోటాలో ఈ సంఘటన జరిగింది. మే 31న సుభాష్ నగర్ ప్రాంతంలో రెండు ఎద్దుల మధ్య ఫైట్ జరిగింది. సమీపంలోని షాపు మెట్ల వద్ద ఒక వృద్ధుడు నిల్చొని ఉన్నాడు. పోట్లాడుతున్న ఎద్దుల బారి నుంచి తనను తాను రక్షించుకునేందుకు ప్రయత్నించాడు.కాగా, మెట్ల వద్ద ఉన్న వృద్ధుడిపైకి ఒక ఎద్దు దూసుకెళ్లింది. కొమ్ములతో బలంగా తోసేయడంతో అతడు మెట్లపై పడిపోయాడు. గమనించిన ఒక వ్యక్తి పరుగున వృద్ధుడి వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న ఎద్దును అక్కడి నుంచి తరిమాడు. అయితే ఎద్దు దాడి వల్ల తీవ్ర బాధతో అల్లాడిన ఆ వృద్ధుడు చనిపోయాడు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన

## ఏడాదిన్నరగా తవ్వకాలే..




ఇబ్బందులు పడుతున్న శ్రీనగర్ కాలనీ వాసులు హైదరాబాద్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ శ్రీనివాసనగర్ కాలనీవాసులు ఏడాదిన్నర నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఏదో ఒక అభివృద్ధి పని పేరుతో కాలనీలో తవ్వకాలు జరుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తి నరకం అనుభవిస్తున్నారు. %దీఘస్త్రష్ట ాూఎఎవతీజూవ్% ఎ అంబర్‌పేట, జూన్ 7: హైదరాబాద్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ శ్రీనివాసనగర్ కాలనీవాసులు ఏడాదిన్నర నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఏదో ఒక అభివృద్ధి పని పేరుతో కాలనీలో తవ్వకాలు జరుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తి నరకం అనుభవిస్తున్నారు. దీనిపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు చూడు ఏదో పని మీద తమ కాలనీలో తవ్వకాలు జరుపుతున్నారని వాపోతున్నారు.వివరాల్లోకి వెళ్తే.. శ్రీనివాసనగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ ఇం.నెం. 2-2-654 నుంచి 2-2-677 వరకు గల ఈ కాలనీలో ఏడాదిన్నర క్రితం మంచినీటి పైప్‌లైన్ వేయడానికి రోడ్డు తవ్వారు. ఆ పైప్‌లైన్ ఈ కాలనీకి కూడా కాదు. పక్కన ఉన్న పాముల బస్తీ కోసం ఈ బస్తీ నుంచి పైప్‌లైన్ తీసుకుపోతూ తవ్వారు. అప్పుడు ఏకంగా 45 రోజులు తవ్వి వదిలిపెట్టారు. పైప్‌లైన్ వేసిన తర్వాత మట్టితో గుంతలను పూడ్చారు. కానీ రోడ్డుకు మరమ్మతులు చేయలేదు. అలాగే గత దీపావళి(2024) సమయంలో డ్రైనేజీ పైప్‌లైన్ వేయడానికి మళ్లీ తవ్వారు. మంచినీటికోసం ఒకపైక్కన తవ్వగా.. డ్రైనేజీ పైప్‌లైన్ కోసం రోడ్డు మధ్యలో తవ్వారు. పైప్‌లైన్ వేసిన తర్వాత అంటే దీపావళికి ఈ పనులు చేస్తే సంక్రాంతి వరకు ( జనవరి 2025 వరకు ) రోడ్డును అలాగే ఉంచారు. మట్టిపోసి గుంతలను నింపారు. కానీ మరమ్మతులు చేయలేదు. బస్తీవాసులంతా ఫిర్యాదులు మీద ఫిర్యాదులు చేస్తే అప్పుడు ప్యాచ్‌వర్క్ చేశారు.మళ్లీ మూడు నెలల క్రితం మార్చి నెలలో కొత్త రోడ్డు వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్, వీహెచ్ తదితరులు శంకుస్థాపన చేశారు. కానీ పది రోజుల క్రితం రోడ్డును తవ్వి.. అలాగే వదిలారు. రోడ్డు వేయడం లేదు. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం ద్వారా వృద్ధులు నడవలేకపోతున్నారు. దీంతో తమకు ఇవేమీ బాధలంటూ మొత్తుకుంటున్నారు. ఏడాదిన్నర నుంచి వివిధ రకాల పనుల కోసం కాలనీ రోడ్డును తవ్వి తమను ఇబ్బందులపాలు చేస్తున్నారని వాపోతున్నారు. పది రోజుల క్రితం రోడ్డును తవ్వి ఇంకా పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బాధను ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తమ బాధను పట్టించుకోని వెంటనే రోడ్డు వేసేలా చూడాలని కోరుతున్నారు.

## ఆలేరు కేంద్రంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి



పసునూరి వీరేశం నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు టౌన్, జూన్ 11 : నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు పేరుకే అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉందని, కానీ ఆలేరుకు రావాల్సిన కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల ఆలేరు ప్రాంతాన్ని పాలకులు పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. గతంలో ఆలేరులో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయం యాదగిరిగుట్ట తరలించడం జరిగిందన్నారు. అలాగే ఆలేరుకు రావాల్సిన ఏసీపీ కార్యాలయం, ఆలేరులో ఉండాల్సిన సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఆలేరుకు రావాల్సిన వంద పడకల హాస్పిటల్ యాదగిరిగుట్ట ప్రాంతానికి తరలించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుర్కపల్లికి తరలించడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఆలేరు ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, దాదాపు 18 నెలలు కావస్తున్నా ఇంతవరకు అధికార ప్రకటన రాకపోవడం శోచనీయమన్నారు. ఈ విధంగా ఆలేరులోని కార్యాలయాలు వేరే ప్రాంతానికి తరలిస్తే 2026లో జరిగే డీలిమిటేషన్‌లో ఆలేరు అసెంబ్లీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.వెంటనే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి ఆలేరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన అధికార ప్రకటన చేయించాలన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేయించాలని ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపును వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేశ్, నంద గంగేశ్, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, బిక్కిరి సహదేవ్, బాంబే రవి పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో శ్రీ రాంసాగర్ లక్ష్యం సాకారం..



1964లో మొదలైన పనులు 2 దశాబ్దాలపాటు కొనసాగాయి. అంచనా వ్యయం రూ.40 కోట్ల నుంచి రూ.15000 కోట్లకు పెరిగింది కానీ సగం ఆయకట్టుకూ నీళ్లందించలేదు. ప్రాజెక్టు కాలువలు పూర్తి చేసి నీటి విడుదల ప్రారంభించేనాటికే ప్రధాన జలాశయం సామర్థ్యం 12 టీఎంసీలు తగ్గింది. ఉమ్మడి ఏపీలో గోదావరిపై నిర్మించిన ఒకే ఒక్క భారీ ప్రాజెక్టు శ్రీరాంసాగర్!ఇది ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అంటూ ఉమ్మడి పాలకులు ఊదరగొట్టినా ఆచరణలో దుఃఖదాయిగానే మిగిలిపోయింది. కేసీఆర్ మాటల్లో చెప్పాలంటే 'చూసుక మురువ.. చెప్పుక ఏడ్వ' అన్నట్టు! హైదరాబాద్ స్టేట్‌లో ఈ ప్రాజెక్టును 1953లో ప్రతిపాదిస్తే ఆ తర్వాత దశాబ్దానికి 1963లో శిలా ఫలకం పడింది.75 శాతం డిపెండబులిటీపై సుమారు 156 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని గత పాలకులు చెప్పారు. 112 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మించి, 196 టీఎంసీలను వినియోగించుకునేలా రూపకల్పన చేశారు.1964లో మొదలైన పనులు 2 దశాబ్దాలపాటు కొనసాగాయి. అంచనా వ్యయం రూ.40 కోట్ల నుంచి రూ.15000 కోట్లకు పెరిగింది కానీ సగం ఆయకట్టుకూ నీళ్లందించలేదు. ప్రాజెక్టు కాలువలు పూర్తి చేసి నీటి విడుదల ప్రారంభించేనాటికే ప్రధాన జలాశయం సామర్థ్యం 12 టీఎంసీలు తగ్గింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీఎంసీల సామర్థ్యం తగ్గింది. గడిచిన పదేండ్లలో ఇప్పుడు మరో 10 టీఎంసీలు తగ్గింది. ప్రస్తుతం ఎస్సారెస్పీ నీటినిల్వ సామర్థ్యం 80 టీఎంసీలకు పడిపోయింది. 32 టీఎంసీల నీటినిల్వను కోల్పోయింది. ఇక ఎస్సారె-స్పీ స్టేజ్-1లో అంటే ఎల్‌ఎండీకి ఎగువన అంటే ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ 0-284 కి.మీ వరకు మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉన్నది. అందులో 1/3 తరి, 2/3 మెట్ట పంటలకు నీరిందించేలా ప్రాజెక్టును డిజైన్ చేసినా ఏనాడూ స్టేజ్-1లో మొత్తం ఆయకట్టులో రెండు వంతుల ఆయకట్టుకు కూడా నీళ్లందిన దాఖలాల్లేవు.ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షల ఎకరాలు దాటలేదంటే దాని దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. అప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో దిద్దుబాటుకు ఏవైనా చర్యలు చేపట్టారా? అంటే అదీ లేదు. పైగా మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టు ఉన్న ఆయకట్టుకే దిక్కులేని ఎస్సారెస్పీని ఆధారంగా చేసుకుని మరిన్ని ప్రాజెక్టులు చేపట్టారు. 1984లో ఎస్సారెస్పీ రెండో దశ అంటే కాకతీయ కాలువను 284 కి.మీ నుంచి 347 కి.మీ వరకు విస్తరణ పనులకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు. 4.40 లక్షలకు అదనపు ఆయకట్టును చేర్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండు పర్యాయాలు 1996, 2002లో ఈ పనులకూ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఏర్పాటు నాటికి కూడా పనులు పూర్తికాలేదు. పూర్తయిన కాలువలూ నీళ్లివ్వకుండానే శిథిలావస్థకు చేరాయి. ఎస్సారెస్పీ ఆధారంగానే చౌటుపల్లి హన్మంతరెడ్డి ప్రాజెక్టు నిర్మించారు. కాల్వలు సిద్ధమయ్యే సమయానికి ఎగువన మహారాష్ట్ర బాబ్లీ సహా ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు కట్టడంతో అసలు జలాశయంలోకి వరద రావడమే తగ్గిపోయింది.అడపాదడపా వరద వచ్చినా ప్రాజెక్టు కింద ఉన్న 14 లక్షల ఎకరాల్లో సగం ఆయకట్టుకూ నీరందడం గగనమైంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ తీర్చిదిద్దిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎస్సారెస్పీ ఆయకట్టుకు శాశ్వత భరోసా లభించింది. ప్రాజెక్టు ప్రతిపాదిత లక్ష్యాన్ని నెరవేర్చింది. ఎస్సారెస్పీకి తగినంత వరద రానిరోజుల్లో కాళేశ్వరంలో భాగంగా వరద కాల్వ నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి తరలించే ప్రాణహిత జలాలను పునర్జీవ పథకం ద్వారా వరద కాల్వ నుంచి రివర్స్ పంపింగ్ చేసి శ్రీరాంసాగర్ జలాశయంలో పోసేలా పథకాన్ని రూపొందించారు. వరద కాల్వను 1.5 టీఎంసీల నీటితో 122 కిలోమీటర్ల పొడవునా రిజర్వాయర్‌గా మార్చారు. వరద కాలువను, ఎస్సారెస్పీ కాకతీయ కాలువను అనుసంధానం చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీటిపంపిణీని ఎల్‌ఎండీ వరకే పరిమితం చేశారు. దిగువ ఆయకట్టుకు వరద కాలువ ద్వారా సప్లిమెంట్ చేశారు. దీంతో శ్రీరాంసాగర్‌పై భారం గణనీయంగా తగ్గింది. ఫలితంగా నేడు ఎస్సారెస్పీ గత లక్ష్యాలను చేరుకోవడమేగాక, కొత్త చరిత్రను లిఖిస్తున్నది. వరదాయిని పేరును సార్థకం చేసుకుంటున్నది.

## గొంతునొక్కి పిల్లల్ని చంపేందుకు తల్లి యత్నం.. కుమార్తె మృతి, కుమారుడి పరిస్థితి విషమం





కన్న పిల్లలను చంపేందుకు తల్లి ప్రయత్నించింది. గొంతు నొక్కడంతో ఆరేళ్ల కుమార్తె మరణించింది. మూడేళ్ల కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నది. (ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ మహిళను అరెస్ట్ చేశారు. గొంతునొక్కి పిల్లల్ని చంపేందుకు తల్లి యత్నం.. కుమార్తె మృతి, కుమారుడి పరిస్థితి విషమంలక్నో: కన్న పిల్లలను చంపేందుకు తల్లి ప్రయత్నించింది. గొంతు నొక్కడంతో ఆరేళ్ల కుమార్తె మరణించింది. మూడేళ్ల కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నది ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సునీల్ యాదవ్, సరోజ భార్యాభర్తలు. వృత్తిరీత్యా డ్రైవర్ అయిన సునీల్ లక్నోలో నివసిస్తున్నాడు. తన సోదరుడి పెళ్లి కోసం 20 రోజుల కిందట గ్రామానికి తిరిగి వచ్చాడు.కాగా, జూన్ 9న సరోజ తన ఇద్దరు పిల్లలను కొట్టింది. భర్త సునీల్ ఆమెను అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో స్థానికులు జోక్యం చేసుకున్నారు. అయితే సోమవారం రాత్రి సరోజ మళ్లీ తన పిల్లలపై దాడి చేసింది. కొట్టడంతోపాటు వారి గొంతు నొక్కింది. ఈ నేపథ్యంలో ఆరేళ్ల కుమార్తె శాన్విని మరణించింది. మూడేళ్ల కుమారుడు కార్తీక్ తీవ్రంగా గాయపడ్డాడు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మూడేళ్ల బాలుడికి చికిత్స అందిస్తున్నారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. నిందితురాలైన మహిళను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మామ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## వేద పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభం శ్రీరామభద్ర





వేద సంస్కృత పాఠశాలలో 2025-26వ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరామభద్ర వేద సంస్కృత పాఠశాలలో 2025-26వ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 12 సంవత్సరాలున్న వటువులకు మాత్రమే అడ్మిషన్ ఇవ్వనున్నట్లు.. పాఠశాలలో చేరదలుచుకున్న వారు 99855 59791 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చున్నారు. ప్రవేశాలకు ఈ నెల 30 చివరి తేదీగా పేర్కొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com






# మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే..!

బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది.బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ట్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ట్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది.ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. ఫాల్కే బయోపిక్ హక్కులు ఎవరికి? తెలుగులో అయితే సీతారామం తో ఆమె క్రేజ్ పెరిగింది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. సో రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ ని ఏర్పరచుకోవాలని చూస్తుంది. మరి అది ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.

## నితిన్ తమ్ముడుతో ఆ ఫీట్ సాధిస్తాడా..?




లవర్ బోయ్ నితిన్ రాబిన్ హుడ్ తో సక్సెస్ కొడతాడని అనుకోగా అది కాస్త నిరాశపరిచింది. నెక్స్ట్ రాబోతున్న తమ్ముడు సినిమా మీద భారం పడింది. దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా తమ్ముడు. సినిమాలో నిన్నటి తరం హీరోయిన్ లయ ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. నితిన్ సరసన సప్తమి గౌడ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది.టైటిల్ లోనే సినిమా కథ ఎలా ఉండబోతుందని తెలుస్తుండగా ఈసారి నితిన్ నుంచి రాబోతున్న ఈ యాక్షన్ మూవీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. నితిన్ తమ్ముడు సినిమాతో కెరీర్ లో మొదటిసారి 100 కోట్లు టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. ఈమధ్య బడ్జెట్ తో సంబంధం లేకుండా ఆడియన్స్ కి నచ్చితే చాలు ఆ సినిమాను 100 కోట్ల క్లబ్ లో ఉండేలా చేస్తున్నారు ప్రేక్షకులు.నితిన్ తమ్ముడు సినిమాను ఆడియన్స్ కి రీచ్ అయ్యేలా ప్రమోషన్స్ ప్లానింగ్ కూడా చేయబోతున్నారట. నితిన్ ఈమధ్య అసలేమాత్రం ఫాం లో లేకపోయినా తమ్ముడు మాత్రం కచ్చితంగా టార్గెట్ రీచ్ అవుతుందని చెబుతున్నారు. సినిమాలో ఎమోషన్, యాక్షన్ ఆడియన్స్ కి కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటాయని అంటున్నారు. ఐతే త్వరలో సినిమా నుంచి టీజర్ రాబోతుందని తెలుస్తుంది. ఆ టీజర్ తోనే తమ్ముడు మీద ఒక హైప్ తీసుకురావాలని చూస్తున్నారు.నితిన్ తమ్ముడు సినిమా తర్వాత బలగం వేణుతో ఎల్లమ్మ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. తమ్ముడు సినిమా పూర్తి చేసి నితిన్ ఇక పూర్తిగా ఎల్లమ్మ కోసం టైం కేటాయించాలని చూస్తున్నాడు. తమ్ముడు తో హిట్ టాక్ ఎక్కాలని చూస్తున్న నితిన్ ఆ నెక్స్ట్ రాబోతున్న ఎల్లమ్మ తో కూడా భారీ హిట్ టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. నితిన్ తమ్ముడు, ఎల్లమ్మ రెండు సినిమాలు కూడా దిల్ రాజు నిర్మాణంలోనే వస్తున్నాయి. దిల్ రాజు ఈ రెండు సినిమాల విషయంలో స్పెషల్ ప్లానింగ్ తో ఉన్నట్టు తెలుస్తుంది

## రానా నాయుడు సీజన్2 ట్రైలర్..
# మేకర్స్ జాగ్రత్త పడ్డట్టే ఉన్నారు




దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. ఈ సిరీస్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువైందనే కామెంట్స్ వినిపించినా ఆడియన్స్ మాత్రం ఈ సిరీస్ ను విపరీతంగా ఆదరించారు. దీంతో రానా నాయుడు సిరీస్ కు సీక్వెల్ గా రానా నాయుడు సీజన్2 ను తెరకెక్కించి దాన్ని రిలీజ్ కు రెడీ చేశారు. రానా నాయుడు సీజన్2 మొదటి సీజన్ ను మరిపిస్తుందని, ఈసారి యాక్షన్, డ్రామా ఎక్కువగా ఉండనుందని ఇప్పటికే వెంకటేష్ వెల్లడించాడు. రానా నాయుడు సీజన్2 జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సీజన్ అందుబాటులోకి రానుండగా రీసెంట్ గా నెట్‌ఫ్లిక్స్ రానా నాయుడు సీజన్2 ట్రైలర్ ను రిలీజ్ చేసింది. మొదటి పార్ట్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువగా ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో రానా నాయుడు2 లో దాన్ని కాస్త తగ్గించినట్టు అనిపిస్తుంది. అంతేకాదు, తొలి సీజన్ కు మించిన వినోదం, థ్రిల్ కూడా ఈ సీజన్ లో ఉండనున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. నాగ నాయుడిగా వెంకటేష్ తన కుటుంబం కోసం ఎంత వరకైనా వెళ్లే వాడిగా అద్భుతమైన నటనను కనబరిచాడు. కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా సంయుక్తంగా దర్శకత్వం వహించిన రానా నాయుడు సీజన్2 ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించాయి. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా ఈ సిరీస్ లో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ కు కొడుకుగా రానా కనిపించనున్నాడు. ట్రైలర్ చూస్తుంటే మొదటి సీజన్ లో చేసిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకుని ఈసారి టీమ్ కాస్త జాగ్రత్త పడినట్టు అనిపిస్తుంది.

## అఖండ 2' జార్జియా షెడ్యూల్ అప్‌డేట్




బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్ను సొంతం చేసుకున్నాడు. బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇందులో కొన్ని సినిమాలు థియేట్రికల్ రిలీజ్‌లో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా ఇతర బిజినెస్‌లు కలుపుకుని నిర్మాతలకు లాభాలు తెచ్చి పెట్టాయని, అంతే కాకుండా అభిమానులకు పూర్తి స్థాయి సంతృప్తిని అందించాయి అనడంలో సందేహం లేదు. అందుకే బాలకృష్ణ నుంచి సినిమా అనగానే అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దసరా కానుకగా విడుదల చేయబోతున్నారు.బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక ఈ సినిమా సైతం మరో భారీ విజయాన్ని దక్కించుకోవడం ఖాయం అని, వీరి కాంబోకు డబుల్ హ్యాట్రిక్ దక్కడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. బాలకృష్ణ ఆ మధ్య ఏపీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా అఖండ 2 సినిమా ఆలస్యం అయింది. అంతే కాకుండా ఎమ్మెల్యేగా బిజీగా ఉండటం వల్ల బాలకృష్ణ షూటింగ్‌కు ఎక్కువ సమయం కేటాయించలేక పోయారు. అఖండ 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం జార్జియా షెడ్యూల్ జరుగుతోంది. ఈనెల రెండో వారంలో అఖండ 2 సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ పూర్తి అవుతుంది. ఆ షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. బ్యాలన్స్ వర్క్‌ను ఇదే నెల చివరి వారంలో ప్రారంభించి హైదరాబాద్‌తో పాటు ఏపీలో కొన్ని చోట్ల షూటింగ్ చేస్తారు. దాంతో సినిమా మొత్తం పూర్తి అవుతుంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జులై చివరి వరకు లేదా ఆగస్టు మొదటి వారంలో అఖండ 2 షూటింగ్‌కి గుమ్మడి కాయ కొట్టే అవకాశాలు ఉన్నాయి. సినిమా విడుదలను సెప్టెంబర్‌లో ప్లాన్ చేశారు కనుక రిలీజ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండక పోవచ్చు. అఖండ 2 సినిమా షూటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయబోతున్నారు. దసరా కానుకగా అఖండ 2 సినిమాను విడుదల చేయాలని బోయపాటి ప్రయత్నాలు చేస్తున్నాడు. చాలా నెలల క్రితమే సెప్టెంబర్ డేట్‌ను అఖండ 2 కి ఫిక్స్ చేశారు. కనుక మరే సినిమా పోటీ వచ్చినా అఖండ 2 రిలీజ్ అవుతుంది కనుక తగ్గాల్సిందే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ఇటీవల పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాను సైతం సెప్టెంబర్‌లోనే విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కనుక అఖండ 2, ఓజీ సినిమాల రిలీజ్ విషయంలో మేకర్స్ చర్చించే అవకాశాలు ఉన్నాయి. రెండు సినిమాలకు కనీసం వారం గ్యాప్‌తో విడుదల చేసే విధంగా ప్లాన్ చేసే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే రెండు సినిమాలకు ఇబ్బంది ఉండదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



## కన్నప్ప ఫ్యూచర్ ప్లాన్స్ కూడా గట్టిగానే..

ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా మంచి హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రం భక్త కన్నప్ప జీవిత కథ ఆధారంగా ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో, మోహన్ బాబు నిర్మాణంలో రూపొందుతోంది. సినిమాలో విష్ణు మంచు ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం జూన్ 27న విడుదలకు సిద్ధమవుతోంది. ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. భారీ స్కేల్‌లో షూటింగ్‌ను న్యూజిలాండ్, హైదరాబాద్‌లో చిత్రీకరించిన విషయం తెలిసిందే. అక్షయ్ కుమార్ శివుడిగా, మోహన్‌లాల్ కిరాటగా, ప్రభాస్ రుద్రగా నటిస్తున్న ఈ సినిమా, భక్త కన్నప్ప శివుని పట్ల అచంచలమైన భక్తిని, త్యాగాన్ని చూపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు, పోస్టర్‌లు అభిమానులను ఆకర్షించాయి, ఈ సినిమా విజువల్ గ్రాండియర్‌ను వాగ్దానం చేస్తున్నాయి. ఇక 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో భాగంగా ఇండోర్‌లో భారీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.